**విలేఖరులు కావలెను**

ప్రతికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 1 ఆదివారం, మార్చి 31, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల : 2

## పలు టీవీ, యూట్యూబ్ ఛానళ్లకు కేటీఆర్ లీగల్ నోటీసులు



హైదరాబాద్: తమపై అసత్య ప్రచారం చేస్తున్న పలు టీవీ, యూట్యూబ్ ఛానళ్లకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీసులు పంపించారు. మొత్తం 10 సంస్థలకు కేటీఆర్ లీగల్ నోటీసులు పంపారు. మీడియా సంస్థలు, యూట్యూబ్ ఛానళ్లతో పాటు నేరుగా యూట్యూబ్ సంస్థకు కూడా నోటీసులు ఇచ్చారు. కేవలం ఒక కుట్ర, ఎజెండాలో భాగంగా తమపై ఈ ప్రచారం జరుగుతోందని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ ప్రచారాన్ని చట్టబద్ధంగా ఎదుర్కొంటామని తెలిపారు. తమకు సంబంధం లేని విషయాలలో, తమ పేరును, ఫోటోలను ప్రస్తావిస్తున్న ప్రతి ఒక్క మీడియా సంస్థ, యూట్యూబ్ ఛానళ్లపై న్యాయపరమైన చర్యలతో పాటు పరువు నష్టం కేసులు వేస్తామని హెచ్చరించారు. గతంలోనూ తమపై అసత్య ప్రచారం చేస్తున్న పలు సంస్థలకు కేటీఆర్ లీగల్ నోటీసులు పంపించారు. దీంతో ఆయా సంస్థలు తప్పును సరిదిద్దుకొని, అసత్యపూరిత వీడియోలను తీసివేస్తున్నామని ప్రకటించాయి.

## 'దానం'పై వేటు వేయకుంటే కోర్టుకు : కౌశిక్‌రెడ్డి



హైదరాబాద్: బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని అసెంబ్లీ స్పీకర్‌కు పిట ిషన్ ఇచ్చి 12 రోజులు కావస్తున్నా స్పందన లేదని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. దానం అనర్హత పిటిషన్‌పై స్పీక ర్ చర్య తీసుకోని పక్షంలో న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముఠా గోపా ల్, బండారి లక్ష్మారెడ్డితో కలిసి శనివారం తెలంగాణ భవ న్‌లో కౌశిక్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. అనర్హత వేటుకు సంబంధించి అదనపు అఫిడవిట్ సమర్పించేం దుకు శనివారం సభాపతిని కలి సేందుకు వెళ్లినా అసెంబ్లీలో ఎవరూ అందుబా టులో లేరన్నారు. కార్యదర్శి కూడా అందుబా టులో లేకపోవడంపై ఆయనపై ఒత్తిళ్లు ఉన్నా యనే అభిప్రాయం కలుగుతోందన్నారు. సికిం ద్రాబా ద్ లోక్‌సభ నియోజకవర్గం అభ్యర్థిగా దానంను కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ప్రకటి ంచినా స్పీకర్ నిర్ణయం తీసుకోవడం లేదన్నారు. దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేస్తే దేశమంతా హర్షిస్తుందని కౌశిక్‌రెడ్డి అన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డికి కేకే విందు

### కాంగ్రెస్‌లో కేకే ఎప్పుడు చేరే అంశంపై చర్చ .. నేడు ఢిల్లీ వెళ్లనున్న రేవంత్, భట్టి, ఉత్తమ్



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలకు బీఆర్ఎస్ సెక్రెటరీ జనరల్, రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావు తన ఇంట్లో విందు ఇచ్చారు. కేకే బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్న నేపథ్యంలో ఈ కార్యక్ర మం ఏర్పాటు చేశారు. కేకే శుక్రవారమే సీఎం నివాసానికి వెళ్లి.. తన ఇంట్లో డిన్నర్‌కు రావాల్సిందిగా ఆహ్వానించారు. పలువురు మంత్రులు, నేతలను కూడా రావాలని కోరారు. ఈ మేరకు శనివారం సాయంత్రం సీఎం రేవంత్, మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు రేణుకా చౌదరి, అనిల్‌యాదవ్, సీనియర్ నేత కె.జానారెడ్డి, ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, వివేక్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి తదితరులు హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని కేకే నివాసానికి వెళ్లారు. శనివారం ఉదయమే కాంగ్రెస్‌లో చేరిన హైదరాబాద్ మేయర్, కేకే కుమార్తె గద్వాల విజయలక్ష్మి వారికి స్వాగతం పలికారు. కేకే ఆతిథ్యాన్ని స్వీకరించాక రేవంత్ వెళ్లిపోయారు. ఈ సందర్భంగా కేకే ఎప్పుడు కాంగ్రెస్‌లో చేరుతారు, ఎవరి సమక్షంలో చేరుతారన్న దానిపై నేతలు చర్చించారు. అయితే కేకే ఆదివారం ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పెద్దల సమక్షంలో పార్టీలో చేరనున్నట్టు ప్రచారం జరుగుతోంది.

**కడియం శ్రీహరి, కావ్య నేడు చేరే చాన్స్!**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆయన కుమార్తె కావ్య కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు చేరుతారన్న దానిపై స్పష్టత రాలేదు. శనివారం తన అనుచరులతో సమావేశమైన కడియం.. అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటానని మాత్రమే చెప్పారు. మరోవైపు లోక్‌సభ అభ్యర్థిత్వాల ఖరారు కోసం కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ (సీఈసీ) ఆదివారం ఢిల్లీలో సమావేశం కానుంది. తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న నాలుగు స్థానాలకు అభ్యర్థులను ఈ భేటీలో ఖరారు చేయనున్నట్టు సమాచారం. కడియం కుమార్తె కావ్య వరంగల్‌లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉంటారన్న చర్చ నేపథ్యంలో.. శ్రీహరి, ఆయన కుమార్తె కావ్య ఆదివారమే కాంగ్రెస్ కండువా కప్పుకొనే అవకాశం ఉందని గాంధీభవన్ వర్గాలు చెప్తున్నాయి. కాగా సీఈసీ సమావేశంలో పాల్గొనేందుకు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ ఆదివారం ఢిల్లీ వెళ్లనున్నారు.

# కరెంట్ కోతలుండొద్దు

### ::: సీఎం రేవంత్



**వేసవి డిమాండ్‌కు సరిపడా విద్యుత్ లభ్యత ఉంది..**

**నిరంతర సరఫరాకు సన్నద్ధంగా ఉండాలి**

**తాగునీటి కొరత రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి**

**విద్యుత్, తాగునీటి సరఫరాపై అధికారులకు సీఎం సూచనలు**

హైదరాబాద్: వేసవిలో పెరిగిన డిమాండ్‌కు సరిపడా విద్యుత్ లభ్యత ఉందని.. ఎక్కడా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండ రాదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వేసవి తీవ్రతతో పెరిగిన డిమాండ్‌కు సరిపడా విద్యుత్ సరఫరా చేసేం దుకు సన్నద్ధంగా ఉండాలని అన్నారు. కరెంట్ పోయిందనే ఫిర్యా దులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా సమస్య తలె త్తినా వెంటనే పరిష్కరించాలని చెప్పారు.వేసవిలో విద్యుత్, తాగు నీటి సరఫరాకు తీసుకోవాల్సిన చర్యలపై శనివారం అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచనలు జారీ చేశారు. అత్యవసర సేవలైన విద్యుత్, తాగునీటి సరఫరాలపై తొలుత సమీక్ష నిర్వహించాలని సీఎం భావించినా, ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో కేవలం సూచనలు జారీ చేశారని సీఎంఓ కార్యాలయ వర్గాలు తెలిపాయి. వేసవి అవసరాలకు అనుగుణంగా విద్యుత్ సరఫరా చేసే కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి కోరారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా, పంటలు ఎండిపోకుండా, పరీక్షలకు ప్రిపేరయ్యే విద్యార్థులకు ఇబ్బంది తలెత్తకుండా చూడాలని చెప్పారు. గత ఏడాది కంటే రాష్ట్రంలో ఈ ఏడాది అత్యధికంగా విద్యుత్ సరఫరా చేయటం కొత్త రికార్డును నమోదు చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. మార్చిలో డిమాండ్ గణనీయంగా పెరిగిందని, పీక్ డిమాండ్ ఉన్నా, కోత లేకుండా విద్యుత్‌ను అందించటంలో డిస్కంలు సమర్థవంతమైన పాత్ర పోషించాయని ప్రశంసించారు. ఆ శాఖ మంత్రి భట్టి విక్రమార్కని అభినందించారు. అన్ని ప్రాంతాల్లో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఏప్రిల్, మే, జూన్ వరకు స్థానికంగా ఉన్న నీటి వనరులను ఉపయోగించుకోవాలని సూచించారు. బోర్‌వెల్స్, బావులను తాగునీటి అవసరాలకు వాడుకోవాలని, సమీపంలో ఉన్న నీటి వనరులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# ఈసారి జగన్‌ను ప్రజలు ఓడించడం ఖాయం.. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ: చంద్రబాబు

శ్రీకాళహస్తి ప్రజాగళం బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ కీలక ప్రకటన చేశారు. ఈసారి జగన్‌ను ప్రజలు ఓడించడం ఖాయమని, నిరుద్యోగులు బాధ పడ కూడదని తాము అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ వేస్తామన్నారు. ఛార్జీలు పెంచకుండా కోతలు లేని విద్యుత్ సరఫరా చేశామని చంద్రబాబు గుర్తు చేశారు. ఎర్రచంద నం స్మగ్లింగ్‌పై ఉక్కుపాదం మోపినట్లు పేర్కొన్నారు. రేణిగుంటలో ఎన్నో పరిశ్రమలు ఏర్పాటు చేశామన్నారు. మనం పరిశ్రమలు తెస్తే వైసీపీ నేతలు వాటి నుంచి వసూ ళ్లు మొదలుపెట్టారని ఎద్దేవా చేశారు. అలాగే రేణిగుంట విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా తీర్చి దిద్దామని చెప్పారు. నెల్లూరులో కూడా ఒక ఎయిర్‌పోర్టు నిర్మించాలనుకున్నట్లు టీడీపీ అధినేత వెల్లడించారు. టీడీపీ కూటమి సభలు జనంతో కళకళలాడుతుంటే.. జగన్ సభలు వెలవెల బోతున్నాయన్నారు. ఎన్నికల బరిలో ఉన్న స్థానిక అభ్యర్థి గోపాలకృష్ణా రెడ్డి పదవి ఉంటే ఒదిగి పనిచేసే మంచి మనిషి అని చెప్పారు. ఈసారి జనం ఆలోచించి ఓటు వేయాలని చంద్రబాబు కోరారు.

# మీ ఓటుతోనే మీ రాత మార్పు: సీఎం వైఎస్ జగన్

**కళ్లెదుట కనిపిస్తున్న అభివృద్ధిని ఇంటింటా వివరించండి**

**పత్తికొండ నియోజకవర్గం తుగ్గలిలో ప్రజలతో ముఖాముఖిలో సీఎం వైఎస్ జగన్**



కర్నూలు: 'గత ప్రభుత్వానికి, మనందరి ప్రభుత్వానికి మధ్య ఉన్న తేడా ఏమిటో ఊరూరా స్పష్టంగా కనిపిస్తోంది. విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి. ఈ మార్పులు కొనసాగడం చాలా అవసరం. ఈ ఎన్నికల్లో ఓటు వేసేది కేవలం ఎంపీ, ఎమ్మెల్యేను ఎన్నుకునేందుకు మాత్రమే కాదు. జరుగుతున్న మార్పును కొనసాగించేందుకే అన్నది ప్రధానం. ఈ మార్పులు కొనసాగితేనే పేదవాడి బతుకులు మారతాయి. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. నేను చెప్పిన మాటల్లో వాస్తవం ఉందనుకుంటేనే మీ బిడ్డకు అండగా నిలిచి ఓటు వేయాలని కోరుతున్నా. జరిగిన మేలును ఇంటింటా చెప్పాలి' అని ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 'మేమంతా సిద్ధం' పేరుతో నిర్వహిస్తున్న బస్సు యాత్ర నాలుగో రోజు శనివారం కర్నూలు జిల్లాలోని పత్తికొండ నియోజకవర్గంతో పాటు అనంతపురం జిల్లాలోనూ కొనసాగింది. తుగ్గలిలో తుగ్గలి, రాతన గ్రామస్తులతో ముఖాముఖి నిర్వహించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించిన సంక్షేమాభివృద్ధిపై రెండు గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేసి ఆశీస్సులు తెలిపారు. 'మళ్లీ ముఖ్యమంత్రిగా నువ్వే రావాలన్నా.. మళ్లీ సీఎంగా ఇక్కడికి రావాలి' అంటూ మహిళలు, రైతులు, విద్యార్థులు హర్షధ్వానాల మధ్య మూకుమ్మడిగా నినదించారు. 'రెండు గ్రామాల పరిధిలో 10 వేల జనాభా ఉన్నారు. గ్రామస్తులంతా కలిసికట్టుగా ఏకమయ్యారు. అందరినీ ఒకటే కోరుతున్నా. ఇంతకు ముందు ప్రభుత్వాలను చూశారు. ఇవాళ మన ప్రభుత్వాన్నీ చూస్తున్నారు. మీరు ఇంతకు ముందు చూడని విధంగా మన ప్రభుత్వ హయాంలోని 58 నెలల్లో ప్రస్ఫుటమైన మార్పులు కన్పిస్తున్నాయి. ఇలాంటి విప్లవాత్మక మార్పులు గత ప్రభుత్వాల్లో ఎందుకు కన్పించలేదు? తుగ్గలి, రాతన సచివాలయ పరిధిలోని గ్రామాల్లో కూడా గొప్ప మార్పు కన్పిస్తుండటం పట్ల ప్రతి ఒక్కరూ ఆలోచించాలి' అని సీఎం కోరారు.

# చేవెళ్ల గడ్డ పై బీఆర్ఎస్ పార్టీ జెండా ను ఎగురవేస్తాం

## రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ కి కానుకగా ఇస్తాం




శేరిలింగంపల్లి మియాపూర్ డివిజన్ మార్చ్ 30 జనసముద్రం న్యూస్ మియాపూర్ డివిజన్ పరిధిలోని నరేన్ గార్డెన్స్ లో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అద్వర్యం లో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ దాయనంద్ గుప్తా, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్,కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,హమీద్ పటేల్,జూపల్లి సత్యనారాయణ,నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, మంజుల రఘునాథ్ రెడ్డి, మాధవరం రోజాదేవి రంగారావు, మాజీ కార్పొరేటర్ సాయి బాబా, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మొవ్వ సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల తో కలిసి పాల్గొని ప్రసంగించిన గౌరవ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని, అందరం కలిసి కట్టుగా సమిష్టి కృషితో పని చేసి అఖండ మేజరిటీ తో కాసాని జ్ఞానేశ్వర్ ని గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇద్దాం అని తెలియచేసారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో శేరిలింగంపల్లి ఎమ్మెల్యేగా గాంధీ ని ఎలా భారీ మెజారిటీతో గెలిపించారో అదే స్ఫూర్తి, పట్టుదల తో కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించాలని సబితా ఇంద్రారెడ్డి తెలియచేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ప్రకటించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని,ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇస్తామన్నారు.పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటుందని,కేసీఆర్ ను ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్దాం అని, అందరిని సమన్వయం చేసుకుంటూ ప్రజలలోకి వెళ్లాలని, ప్రతి గడప గడప కి వెళ్లి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ చేసిన అభివృద్ధి ని వివరిస్తూ ఓట్లు అడుగుదాం అని ఎమ్మెల్యే తెలియచేసారు. కేసీఆర్ బీసీ సామాజిక వర్గానికి పెద్ద పీట వేశారు అని , బీసీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను నిలబెట్టడం జరిగినది అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అందరూ కలిసి కట్టుగా పనిచేసి ,సమిష్టి కృషి తో పని చేద్దాం అని ఎమ్మెల్యే గాంధీ పిలుపునిచ్చారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు మాజీ మంత్రివర్యులు కేటీఆర్ సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో సమగ్ర ,సంతులిత అభివృద్ధి చేశామని,అభివృద్ధి,సంక్షేమం తో ఆదర్శంగా నిలిచాం అని, శేరిలింగంపల్లి ని అగ్రభాగంగా నిలబెట్టామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారుకాంగ్రెస్ పార్టీ మాటల ప్రభుత్వం, చేతకాని ప్రభుత్వం , బూటకపు వాగ్దానాలు చేసి గద్దెనెక్కి నేడు సంక్షేమం ను విస్మరించి, హామీలను విస్మరించి, ప్రజలను మభ్యపెడుతూ పాలన సాగిస్తున్నారు అని గాంధీ అన్నారు.రైతులకు రెండు లక్షల , రుణమాఫీ, రూ. 4000 పించన్లు, 2500 మహిళలకు, అందరికీ ఉచిత కరెంటు ఇలాంటి అన్ని హామీలు తుంగలో తొక్కారు అని అన్నారు.ఆరు గ్యారంటీలు పోయినవి, ఆరు గారడీలు మిగిలినవి.కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు లో విఫలం అయితే ప్రజా గొంతుక అవుదాం.కేసీఆర్ దమ్మున్న నాయకుడు కనుకే తెలంగాణ వచ్చింది. ఈ ఎన్నికల్లో బీసీలకు అత్యధిక స్థానాలు ఇచ్చిన పార్టీ బీఆర్ఎస్. ఏప్రిల్ 13 వ తేదీన జరిగే చేవెళ్ల పార్లమెంట్ మీటింగ్ కు ప్రతి ఒక్కరు తరలి రావాలి.లబీఆర్ఎస్ పార్టీ కి కార్యకర్తలే పట్టుకొమ్మలు అని, కార్యకర్తలే పార్టీ శ్రీ రామ రక్ష అని , ప్రతి ఒక్కరు బీఆర్ ఎస్ పార్టీ పటిష్టతకు సైనికుడిగా పనిచేయాలని అందరికి మంచి భవిష్యత్తు ఉంటుందని, ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా చూసుకుంటామని,ప్రతి ఒక్కరం కష్టపడి బీఆర్ఎస్ పార్టీ ని బలోపేతం చేద్దాం.వచ్చే ఎంపీ ఎన్నికలు ఎదుర్కోవడానికి పకడ్బంధీ కార్యాచరణతో ముందుకు పోతాం.కేసీఆర్ పాలన లో తెలంగాణ ఎన్నో విజయాలు సాధించింది.బీ ఆర్ ఎస్ ఎపుడూ తెలంగాణ ప్రజల పక్షమే. తెలంగాణ తెచ్చిన పార్టీ బీ ఆర్ ఎస్ గెలిచినప్పుడు పొంగి పోలేదు ఓటమి తో కుంగి పోలేదు.మన నైతిక స్థైర్యాన్ని దెబ్బ తీసేందుకు కొందరు ప్రయత్నిస్తుంటారు మనం ధైర్యం కోల్పోవద్దు.ఏమైనా లోపాలు ఉంటే సమీక్షించుకుందాం మనకు పోరాటాలు కొత్త కాదు భవిష్యత్ మనదే అని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు , తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు జాగ్రత్తలతో మండు వేసవిని అధిగమిద్దాం:: జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 30 ముందస్తు జాగ్రత్తలతో మండు వేసవిని అధిగమిద్దాం అని ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తగు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో వేసవి వడగాల్పులు, వడదెబ్బ, ముందస్తు జాగ్రత్త చర్యల జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్ తో కలిసి జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో అధిక ఉష్ణోగ్రత్తలు నమోదయ్యే అవకాశం ఉందని దీనిపై ప్రజలు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలన్నారు. అందులో భాగంగా మునిసిపల్ కమిషనర్ల ఆధ్వర్యంలో అన్ని మునిసిపాలిటీలల్లో స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో విరివిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, పంచాయతీ కార్యదర్శులు స్థానిక ఏ.ఎన్.ఎం.లతో సమన్వయం చేసుకుని వడగాల్పులపై ప్రజలకు అవగాహన కల్పించేలా, అలాగే తగినన్ని ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే వేసవిలో విద్యుత్ అవసరం అధికంగా ఉంటుంది కావున అందుకు కావలసిన చర్యలు చేపట్టాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. గ్రామీణ ఉపాధి హామీ పనులు జరిగే ప్రాంతంలో షెడ్లు, మంచినీటి సౌకర్యం కల్పించడంతో పాటు తగినన్ని ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని గ్రామీణాభివృద్ధి అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పనులు చేసే పని వేళల్లో మార్పులు పరిశీలించాలన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఆయా అంగన్వాడీ వేసవి వడగాల్పుల పై సిడిపిఓ, సూపర్వైజర్లు, అంగన్వాడి వర్కర్ల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లలు, గర్భిణీల సౌలభ్యం కోసం ముందస్తుగా ఓ.ఆర్.ఎస్., సంబందిత ద్రావకాలను సిద్ధంగా ఉంచాలన్నారు. అన్ని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సదుపాయానికి ఎలాంటి కొరత లేకుండా ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు వడగాల్పులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత అవగాహన కల్పించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అటవీ పరిసర ప్రాంతాల్లో వన్యప్రాణులకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు కలగకుండా.. అక్కడక్కడా నీటి తొట్టెలు ఏర్పటు చేసి నీరు నిల్వ ఉండేలా చర్యలు చేపట్టాలని ఆటవీశాఖాధికారులను ఆదేశించారు. ప్రత్యేక జాగ్రత్తలతో పశువుల పెంపకాలను చేపట్టేందుకు పశువుల కాపర్లకు తగిన సూచనలను కరపత్రాల రూపంలో గ్రామాల్లో అవగాహన చేపట్టాలని పశుసంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. ఎండతీవ్రత దృష్ట్యా ప్రమాదాల నివారణకు అగ్ని మాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలోని.. పబ్లిక్ గ్యాదరింగ్ ప్రదేశాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసుకునేలా మున్సిపల్ కమీషనర్లు బాధ్యత తీసుకోవాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఓఆర్ఎస్ ప్యాకెట్ల సరఫరాకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వడదెబ్బ, అతిసారం లాంటి సమస్యలపై వైద్య ఆరోగ్య సిబ్బంది, అధికారులు వెంటనే స్పందిస్తూ తక్షణ సేవాలందించాలన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీ.ఈ.ఓ రమాదేవి, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీఒ లు అలివేలు, నరసింగరావు, సి.పి.ఓ సుబ్బారావు, డి.హెచ్.ఎస్.ఓ మరియన్న, డి.పి.ఓ హరిప్రసాద్, అడిషనల్ డి.ఆర్.డి.ఓ శాంతకుమారి, డి.పి.ఓ అభిమన్యుడు, విద్యుత్ అధికారి నరేష్, ఆర్.అండ్.బి.ఈఈ తానేశ్వర్ మహబూబాబాద్, గూడూరు అటవీ డివిజనల్ అధికారులు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి భాయి ఇందిరా కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్ తనిఖీ చేశారు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్, మార్చి.30 బి.ఎం.హెచ్.ఓ మాట్లాడుతూ, వడదెబ్బ లక్షణాలు ముఖ్యంగా తీవ్రమైన తలనొప్పి, నాడి వేగంగా కొట్టుకోవడం,శరీరంలో నీటిని కోల్పోవడం,పాక్షిక లేదా పూర్తి అపస్మారక స్థితిలోకి వెళ్లడం జరగవచ్చుని,తీవ్రమైన వడగాల్పులు వీచినప్పుడు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని, పొలం పనులు వెళ్లేవారు ఉదయం 6 గంటల నుండి 11 గంటల లోపే వెళ్లి రావాలని,తప్పకుండా అందరూ, రుమాల్ గాని, టోపిని, గొడుగు గాని వెంట తీసుకెళ్లాలని, తెల్లని నూలు వస్త్రాలు ధరించాలని ధరించాలని, ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు బయట తిరగకూడదని, నీరు మరి ఇతర ద్రవపదార్థాలు వీలైనంత ఎక్కువగా తీసుకోవాలని, వడదెబ్బకు గురి అయిన వ్యక్తిని త్వరగా నీడ గల ప్రదేశాన్ని తీసుకెళ్లాలని శరీరాన్ని చల్లని నీటిలో ముంచిన గుడ్డతో తుడవాలని వడదెబ్బ తగిలిన వారికి ఉప్పు, మజ్జిగ, కొబ్బరినీళ్ల, గ్లూకోజ్ మరియు ఇతర లవణాలు ఓఆర్ఎస్ కలిపిన నీటిని త్రాగించాలని ప్రథమ చికిత్స చేసి వెంటనే ఏమాత్రం ఆలస్యం చేయకుండా దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని కోరడం జరిగింది. అత్యవసర సేవలకై 108 వాహనాన్ని ఉపయోగించు కోవాలని, వైద్య సిబ్బంది ప్రజలందరికీ అవగాహన కల్పించాలని తెలిపారు. డిప్యూటీ డిఎంహెచ్వో లు,ప్రోగ్రాం ఆఫీసర్స్, మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ తో ఆఫీసర్ తో హీట్ వేవ్ గురించి గురించి జూమ్ మీటింగ్ కూడా తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎమ్ హెచ్ ఓ,డాక్టర్ అంబరీష్, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్, కె. వి రాజు ,పాల్గొన్నారు.

# భువనగిరి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశంని కలిసిన నాయకులు



యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.30,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరిలో జరిగినటువంటి పత్రికా విలేకరుల సమావేశానికి విచ్చేసినటువంటి క్యామ మల్లేశం.అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత మొదటిసారి భువనగిరికి వచ్చినటువంటి మల్లేశంని కలిసి స్థానికంగా ఉన్నటువంటి సమస్యలు చర్చించి పార్టీ యొక్క మంచి,చెడులు మాట్లాడుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు మాజీ జెడ్పిటిసి. మొగుళ్ళ శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి,వలిగొండ ఎంపీటీసీ పల్సం రమేష్,విద్యార్థి విభాగం నాయకుడు డాక్టర్ వలమల్ల కృష్ణ,మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కూనపురి కవిత,మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షురాలు పడమటి మమతా నరేందర్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షుడు దేగల పాండరి,మాదా శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# ముచ్చటగా మూడోసారి జహీరాబాద్ గడ్డపై గులాబీ జెండా ఎగరవేస్తాం

## -మాజీ ఉపసర్పంచ్ మాణిక్యం యాదవ్

సంగారెడ్డి జిల్లా ఝరసంగం మండలం జనసముద్రం :- ప్రతినిధి కథనం. 30 మార్చ్. సంగారెడ్డి జిల్లా ఝరసంగం మండలం ప్యాలవరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ మాణిక్యం యాదవ్ మాట్లాడుతూ ఓటమిలో ఉన్న బీఆర్ఎస్ పార్టీని విడిచి అధికార పార్టీల్లోకి వెళ్తున్న నాయకులు మీరు గడిచిన పదేండ్లు గౌరవ పదవులు అనుభవించి ప్రజల్లో గుర్తింపు పొందారు. కానీ అధికారం లేకపోతే మీరు ఉండలేకపోతున్నారు, మీకు ఎందుకంటే మా పెద్దలకు మీరు చేస్తున్న ఈ ద్రోహం వారు ఎప్పటికీ మరచిపోరు. లక్షల మంది కార్యకర్తల పార్టీ మాది. కొత్త నాయకత్వం సిద్ధంగా ఉంది ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఉద్యమకారులు, మేధావులు, యువనాయకులు చాలా ఉన్నారు, మీలాంటి స్వార్థపరులు పోతే మాకు అన్న అవకాశాలు వస్తాయి తిరిగి ముచ్చటగా మూడోసారి జహీరాబాద్ గడ్డపై లక్షలాది కార్యకర్తలతో గులాబీ జెండా ఎగరేస్తాం ఆయన అన్నారు.



# ఎన్నికల ఆదేశాల మేరకు ఏఎస్ఐ అవగాహన ప్రోగ్రాము

## ఆల్ పార్టీ మీటింగ్ పొలిటికల్ లీడర్ అవగాహన సదస్సు

రాజన్న సిరిసిల్ల జిల్లా న్యూస్ జన సముద్రం న్యూస్ మార్చి 29 గంభీరావుపేట్ మండల శాఖ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గంబి రావుపేట్ ఏఎస్ఐ గారు గంభీరావుపేట్ మండలంలోని పొలిటికల్ ఆల్ పార్టీల అధ్యక్షులు 18 విలేజి సభ్యులను పిలిపించడం జరిగింది ఎన్నికల అవగాహన ఎన్నికల పాటించవలసిననియమ నిబంధన గురించి ఆల్ పార్టీ సభ్యులకు అవగాహన కోచింగ్ ఇవ్వడం జరిగింది వాట్సప్ గ్రూపుల ద్వారా రెచ్చగొట్టే పోస్టులు మరియు రెచ్చగొట్టే మాటల ద్వారా దూషించుకోవడం ఎటువంటి గొడవలు నిర్వహించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగును శిక్ష విధించడం జరుగును ముందస్తు జాగ్రత్తగా మండల అధ్యక్షులు గౌరవ సభ్యులకు విలేజి గౌరవ అధ్యక్షులు గౌరవ సభ్యులకు సామరస్యంగా శాంతియుతంగా నిర్వహించాలని ఆల్ పార్టీ సభ్యులకువివరించడం జరిగింది. కేసుల పరిణామాలు గురించి వివరించడం జరిగింది అందరూ కలిసిమెలిసి ఎన్నికల్లో సహకరించగలరని కొనడం జరిగింది గంబి రావుపేట ఎస్సై ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది

# గురుకుల పాఠశాలల నూతన భవనాలు నిర్మాణం ఎప్పుడు?

## గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అద్దె భవనాల్లోనే గురుకులాలు

## అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులలకు నూతన భవనాలు నిర్మించాలి

## ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్



జన సముద్రం న్యూస్ సైదాపూర్ మార్చ్ 30: సైదాపూర్ మండల మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల హుజురాబాద్ మండల కేంద్రంలో అద్దె భవనంలో నడుస్తున్న దాన్ని వెంటనే మంత్రి గారు స్పందించి గురుకుల పాఠశాలను సైదాపుర్ లోనే నూతన భవనం నిర్మించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ కోరారు. వారు మాట్లాడుతూ. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల గురుకుల పాఠశాలలు అద్దె భవనాల్లో నే కోనసాగుతన్నాయని నుతన భవనాలు నిర్మించాలని ఎన్ని మార్లు కోరినా పట్టించుకోలేదని గత కొన్ని సంవత్సరాలుగా సైదాపూర్ గురుకుల పాఠశాల హుజురాబాద్ మండలం లో రైస్ మీల్లుల దగ్గర అద్దె భవనాల్లో నడుపుతున్నారని మీల్లుల ద్వారా వచ్చే పోగా వల్ల విద్యార్థులకు చర్మ సమస్యలు శ్వాశకోశ సమస్యలు వస్తాయని ఇలా జరగడం వల్ల విద్యార్థులు చదువుకు దూరమయ్యే అవకాశం ఉందని వేంటనే మంత్రి గారు స్పందించి సైదాపుర్ లోనే గురుకుల పాఠశాలకు నూతన భవనం నిర్మించాలని ఒక ప్రకటనలో రామారపు వెంకటేష్ కోరారు..




# ఏచూరి శీనన్న 43వ వర్ధంతి ఘనంగా జరిపిన ఏ బీ వి పీ

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి.30అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో ఏచూరి శీనన్న 43వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. శనివారం రోజున దేవరకొండ బస్ స్టాప్ వద్ద ఏచూరి శీనన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తూ విద్యార్థి నాయకులు నల్లగొండ నాగార్జున డిగ్రీ కాలేజీ లో. బి ఎస్ సి మొదటి సంవత్సరం చదువుతున్న ఏబీవీపీ నాయకుడు "ఏచూరి శ్రీనివాస్" ను నరహంతక నక్సల్స్ తాబేదారులైన రాడికల్ విద్యార్థి సంఘం గుండాలు 1981 మార్చ్ 30 న ప్రాక్టికల్స్ పూర్తి చేసుకొని వస్తుండగా కాపు కాచి కాలేజ్ గ్రౌండ్ లో కత్తులతో విచక్షణ రహితంగా పొడిచి చంపారు... ఆ అమరవీరుని త్యాగాలు గుర్తు చేసుకుంటూ శ్రీనన్న చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. షహీద్ ఏచూరి శ్రీనివాస్ పోరాటం చేసిన జాతీయ పునర్నిర్మానానికి అంకిత మవుదాం అంటూ మాట్లాడారుఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి లింగాల రాకేష్, యలమల గోపీచంద్, తరుణ్, అజయ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## జెడ్పిటిసి ప్రణీత పింగల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మండల నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.30,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ యదాద్రి భువనగిరి జిల్లా స్త్రీ,శిశు సంక్షేమ స్థాయి సంఘం చైర్మెన్ బీబీనగర్ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి జన్మదినం సందర్భంగా శాలువాతో సన్మానించి,కేక్ కట్ చేపించి,శు భాకాంక్షలు తెలియజేసిన బీబీనగర్ మాజీ సర్పంచ్ మల్లగారి బాగ్యలక్ష్మి శ్రీనివాస్ దంపతులు,మాజీ ఎంపిటిసి మన్నే బాలరాజు,ఎలుగుల నరేందర్ తదితరులు.



## కాంగ్రెస్ పార్టీకే దళిత బహుజనుల మద్దతు టీఎంఆర్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపల్లి ఉదయ్ కుమార్

దామరచర్ల మండలం.మార్చి 30.(జనసముద్రం న్యూస్):దామరచర్ల మండల కేంద్రంలో టీఎంఆర్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపల్లి ఉదయ్ కుమార్ మరియు ఎస్ టి ఆర్ఎస్ రాష్ట్ర యూత్ అధ్యక్షులు పోకల రవికుమార్ ఎస్ టి ఆర్ఎస్ మండల అధ్యక్షులు సవర్ల అశోక్ విలేకరుల సమావేశం నిర్వహించారు,వారు మాట్లాడుతూ బిజెపి పాలిత రాష్ట్రాలలో దళిత బహుజన మహిళలపై అత్యాచారాలు అవమానాలు రైతు కార్మిక వ్యతిరేక చట్టాలు అమలు చేయడం అలాగే రాష్ట్రపతి ద్రౌపది మూర్మును పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవానికి మరియు అయోధ్య రామాలయం ప్రారంభానికి ఆహ్వానించకుండా అవమానించారని అన్నారు,త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో దళిత బహుజనులు బిజెపి పార్టీని ఎండగడతారని విమర్శించారు,పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం రాష్ట్రవ్యాప్త పర్యటనలో భాగంగా నల్గొండ ఎంపీ అభ్యర్థి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రదాత ప్రత్యేక తెలంగాణ సాధకుడు కుందూరు జానారెడ్డి తనయుడు కుందూరు రఘువీర్ రెడ్డిని భారీ మెజారిటీ గెలుపు కోసం బహుజనుల విజ్ఞప్తికై ఏప్రిల్ రెండవ తేదీన టిఎం ఆర్ పిఎస్,ఎస్ టి ఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పోకల కిరణ్ మాదిగ దామరచర్ల మండలానికి రానున్నట్టు తెలిపారు,ఇట్టి సమావేశానికి మండల వ్యాప్తంగా ఉన్న ప్రజాసామికవాదులు, మహిళలు, యువకులు,విద్యార్థులు అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.



## పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం భారీగా తరలి వెళ్ళిన కాంగ్రెస్ నాయకులుజి

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి .30 పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా నల్గొండ జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం మఠంపల్లి మండలంలో జరుగు పార్లమెంటరీ సన్నాహక సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, జాలే నరసింహారెడ్డి నేతృత్వంలో చందంపేట మండలం నుండి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జరపల బద్య నాయక్ ఆధ్వర్యంలో బయలుదేరిన ముఖ్య కార్యకర్తలు, సీనియర్ నాయకులు , గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్, వార్డ్ నెంబర్, పార్టీకి సంబంధించిన వివిధ హోదాలు నాయకులు కేతావత్ మకట్ లాల్, అంజయ్య ,రామావత్ కిషన్ బావాజీ,నెనవత్ కేశ నాయక్, కేతావత్ నాగేశ్వరరావు,లొకసాని నారాయణరెడ్డి, సాదిక్, ఎమ్ పి టి సి మల్లయ్య,కోటి లక్ష్మ నాయక్, రాము, యాదయ్య సుక్కు నాయక్,జరుపుల సక్కు నాయక్, ఉప సర్పంచ్ రవి, గోపి, రఘు, హనుమంతు, గణేష్,శేఖర్, అంకాలు ,వెంకట్రాం,బస్సులో ఉన్న అందరూ, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు వెళ్ళడం జరిగింది.




## మైనార్టీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ దేవరకొండ వారి ఆధ్వర్యంలో చలివేంద్రం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి .30

దేవరకొండ పట్టణ కేంద్రంలోని మైనార్టీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ దేవరకొండ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివెంద్ర కార్యక్రమంలో పాల్గొని మైనారిటీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ వారికి శు భాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఈ కార్యక్రమంలో పి ఏ సీ ఎస్ చైర్మన్ జాల నరసింహా రెడ్డి , నల్గొండ టి పీ సి సి కోఆర్డినేటర్. సిరజ్ ఖాన్ ,దేవరకొండ మండల అద్యక్షులు లోకాసాని శ్రీధర్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ , యూత్ జనరల్ సెక్రెటరీ శుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామీ బ్రహ్మోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

మార్చ్30 జనసముద్రం న్యూస్ చింతపల్లి మండలం చింతపల్లిమండలంలోని గోడుకొండ్ల వెంకటేశ్వర నగర్ (మాల్) లో శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామీ బ్రహ్మోత్సవం కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఆ స్వామి వారి దీవెనలు ఎల్లప్పుడూ దేవరకొండ నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు.తదనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవానీ పవన్ కుమార్, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, సంజీవ రెడ్డి, జాల నరసింహా రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగభూషణ్, అంగిరేకుల గోవర్ధన్, ఆలయ కమిటీ చైర్మన్ వూరే లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరాజ్ ఖాన్, వైస్ ఎంపీపీ యాదిగౌడ్, వడ్త్య దేవేందర్, తిరందాసు కృష్ణయ్య, జాను యాదవ్, గుండ్లపల్లి నరసింహరెడ్డి, కుక్కల గోవర్ధన్ రెడ్డి, లోకసాని శ్రీధర్ రెడ్డి, వేంకటేశ్వర రావు, కిన్నెర హరికృష్ణ, జటావత్ హరి, శేఖర్ గౌడ్, శ్రీశైలం, శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు







## ప్రతి ఒక్కరు శ్రీ అలివేలు మంగ పద్మావతి వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి దైవచింతనతో మానసిక ప్రశాంతత బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

మార్చి 30 (జనసముద్రం న్యూస్ చింతపల్లి మండలం)ప్రతి ఒక్కరు శ్రీ అలివేలు మంగ పద్మావతి వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామంలో శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో గత కేసీఆర్ పాలన ఆలయాలకు మహర్దశ వచ్చింది అని ఆయన అన్నారు.సనాతన హిందూ ధర్మరక్ష పరిరక్షణ కోసం కేసీఆర్ విశేష కృషి చేశారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి కోసం,పునర్నిర్మాణం కోసం బీఆర్ఎస్ సర్కారు కృషి చేసిందన్నారు.ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత కేసిఆర్ గారి పాలనలో ఆలయాలకు పునర్వైభవం వచ్చిందన్నారు.రాష్ట్రంలోని దేవాలయాలు సీఎం కేసీఆర్ కృషితో ఎంతో అభివృద్ధి చెందయని తెలిపారు. యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయ పున:నిర్మాణం చరిత్రలో నిలిచిపోతుందన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ వూరె లక్ష్మణ్,మాజీ రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్ రావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొండూరు శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్,బిఆర్ఎస్ పార్టీ ప్రచార



కార్యదర్శి వింజమూరి రవి,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుతోట నర్సింహ్మా, బిఆర్ఎస్ నాయకులు చింతకుంట్ల విజయ్,కాశగోని వెంకటయ్య,కాశగోని యాదయ్య,బాదేపల్లి పులిరాజు,బాదేపల్లి నీరంజన్,కుంభం శ్రీశైలం గౌడ్,మల్లోజు గోపి,ఆరెకంటి రాధాకృష్ణ, రమావత్ బిచ్య నాయక్,వాంకుడావత్ చందర్ నాయక్,మామిడి పరమేష్,కోడిదూటి లక్ష్మణ్, ఎర్పుల జంగయ్య,సిమర్ల శ్రీను యాదవ్,జిట్టా జగదీష్,గడ్డం శేఖర్ గౌడ్, పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి 30 భువనగిరి నియోజకవర్గం ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో ప్రతి శనివారం శ్రీ లక్ష్మీనారాయణ స్వామి సన్నిధానంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.ఈ శనివారం తేదీ 30- 03 -2024 అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించిన వారు మన వెంకిర్యాల గ్రామ వాస్తవ్యులు బత్తిని మల్లయ్య కీర్తిశేషులు సరోజన గౌడ్ కుమారుడు బత్తిని రమేష్ గౌడ్ అరుణ కుటుంబ సభ్యులు కూతుర్లు అల్లుళ్ళు భీమగోని భార్గవ్ గౌడ్ భవ్య కుర్ర గౌతమ్ గౌడ్ హారిక మనుమలు మనుమరాలు రియాన్స్ యక్షిత్ రాఘవ అవిజ్ఞ అశ్విత్ భవిజ్ఞ కుటుంబ సమేతంగా భగవంతుని దర్శించుకుని స్వామివారి సన్నిధానంలో అన్న ప్రసాదం వితరణ కార్యక్రమము నిర్వహించినారు.వారిని దేవాలయ కమిటీ చైర్మెన్ కసిరెడ్డి ఇందిరా నారాయణరెడ్డి సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమంలో స్వామివారి సేవకులు చెరుకు అచ్చయ్య గౌడ్ మరియు ధర్మకర్తలు చెరుకు బాలరాజు గౌడ్,ఇటుకల శంకరయ్య,పొన్న పాండు,కూనోజు లక్ష్మీనారాయణ,బూరుగుపల్లి నరసింహ,చింతల సురేందర్ మరియు గ్రామ ప్రజలు ఆరె నరసింహ,వట్టిపెల్లి కుమార్,జంగా బుచ్చయ్య,కసిరెడ్డి నారాయణరెడ్డి,జంగ మహేష్,మార్త ఉపేందర్,అశోక్,చింతల మైపాల్ రెడ్డి,ముద్దవాని మల్లయ్య గౌడ్,చెరుకు కుమార్ గౌడ్,డబ్బికర్ రాజేశ్వర్,మడుపు రాకేష్ గ్రామ ప్రజలు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం పూర్తి చేసినారు ఇట్లు ఆలయ కమిటీ వెంకిర్యాల




## ఫోన్ ట్యాపింగ్ లో మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ పాత్ర లేదు బీఆర్ఎస్ పార్టీ నాయకుడు చల్ల మధుసూదన్ రెడ్డి

వెల్దండ,మార్చ్,31(జన సముద్రం న్యూస్) కాంగ్రెస్ నాయకులు బిజెపి నాయకులు కెసిఆర్ గురించి అవాకులు చవాకులు మాట్లాడటం సబబు కాదని బీఆర్ఎస్ నాయకుడు చల్ల మధుసూదన్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడాతూ ఫోన్ ట్యాపింగ్ గురించి దమ్ము ధైర్యం ఉంటే బిజెపి కేంద్రంలో ఉంది సిబిఐ సిట్టింగ్ జడ్జి తో విచారణ జరుపు కోవచ్చని, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉందని రాష్ట సంస్థలతో దర్యాప్తు చేసుకోవచ్చు అన్నారు. ఎంపీ ఎన్నికలలో ఒడి పోతమని ప్రజల దృష్టి మరలించడానికి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం కథ నడిపిస్తున్నారని పేర్కొన్నారు.ఎంపీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు సాధిస్తుందని అన్నారు.



## నూతన వధూరులను ఆశీర్వదించిన మానుకోట పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 30 మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని ఆర్తి గార్డెన్ లో గుగ్గిళ్ళ శారద పీరయ్య మాదిగ కుమారుడు లెనిన్-రమాదేవి ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్ వారితో పాటు ఎస్సీ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ తుళ్ళ ప్రణయ్,మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి వరిపెల్లి పుర్ణచందర్ తదితరులు ఉన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

తుంగతుర్తి ప్రతినిధి మార్చి 30 జనసముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన బీఆర్ఎస్వి తుంగతుర్తి మండల అధ్యక్షులు రచ్చ నవీన్-భావన వివాహం మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో శనివారం జరిగిన శుభకార్యంలో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు, స్థానిక డి జె ఎఫ్ మండల జర్నలిస్టులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో..... ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, జిల్లా నాయకులు ఎస్ ఏ రజాక్, మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, నాగారం మండల అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య,గుండ గాని రాములు గౌడ్, మహిళా మండల కమిటీ అధ్యక్షురాలు తునికి లక్ష్మి, గోపగాని రమేష్, వెంపటి గ్రామ శాఖ అధ్యక్షులు దేశ బోయిన హరీష్ యాదవ్, రవి కుమార్, వెంకటేష్, పుల్లూరు పరుశురాములు, డి జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి శ్రీనివాస్ జిల్లా అధ్యక్షుడు కొండగడుపుల ఎల్లయ్య మండల అధ్యక్షుడు గుండ గాని రాము కోశాధికారి ఇరుగు సైదులు తడకమళ్ళ రమేష్ అండెం సైదులు తదితరులు పాల్గొన్నారు

# రాజకీయంగా ఎదుర్కోలేకనే నాపై తప్పుడు ప్రచారం

# అవకతవకలు జరిగుంటే ఆధారాలతో సహా నిరూపించండి మూల మధుకర్ రెడ్డి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 30 తప్పుడు ఆరోపణ చేస్తే సహించేది లేదు సోషల్ మీడియాలో ప్రచారం చేసే వారిని సంఘ సభ్యులు నిలదీయాలి.బయ్యారం మండల పరిధిలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ రోజు మహాజనసభ నిర్వహించారు. ఈ మహాజన సభకు ముఖ్య అతిథులుగా జిల్లా కోఆపరేటివ్ అధికారులు రాజశేఖర్ రెడ్డి పత్య నాయక్, పాలకవర్గ సభ్యులు హాజరైనారు. అనంతరం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ మహాజన సభ ముఖ్య ఉద్దేశం సొసైటీలో జరిగిన లావాదేవీలను సంఘ సభ్యుల సమక్షంలో తెలియజేయడమేనని మా యొక్క పాలకవర్గం ఏర్పడ్డ కానుండి ఈ రోజు వరకు సంఘం అభివృద్ధి గాని సంఘం ద్వారా రైతులకు ఉపయోగపడే విధంగా ధాన్యం కొనుగోలు, ఎరువుల అమ్మకాలు ఇతర వ్యాపారాల ద్వారా వచ్చినటువంటి ప్రతి ఒక్క లావాదేవీలను ఆడిట్ చేయించడం జరిగిందని, ఎటువంటి అవకతవకలు జరగలేదని అన్నారు. కానీ గత కొద్ది రోజులుగా నన్ను రాజకీయంగా ఎదుర్కోలేక బయ్యారం సొసైటీలో అవకతవకలు జరిగాయని కొందరు వ్యక్తులు సోషల్ మీడియాలో నాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వాటి వెనుకాల కుట్రలను సొసైటీ సభ్యులు కులం కుశంగా అర్థం చేసుకోవాలని, ఎవరు ఏంటో మీరు తెలుసుకుని మన సొసైటీ పై పాలకవర్గంపై తప్పుడు ప్రచారాలు చేస్తున్న వ్యక్తులను నిలదీయాల్సిన బాధ్యత సంఘ సభ్యులకు ఉందన్నారు. కావాలనే కొందరు వ్యక్తులు సొసైటీ అభివృద్ధిని జీర్ణించుకోలేక పాలకవర్గంపై చైర్మన్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని,



నిజంగానే సంఘంలో అవకతవకలు జరిగుంటే ఆధారాలతో సహా ఆ వ్యక్తులు ఈ మహాజన సభకు హాజరై సభ్యుల ముందు నిరూపించేవారని, ఎక్కడో ఉండి నాపై ఏదో ఉద్దేశపూర్వంగా కావాలని సోషల్ మీడియాలో బదనం చేస్తూ సమాజాన్ని పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు వేల్పుల శ్రీనివాస్,తెల్లం బిక్షం,తిరుమల ప్రభాకర్ రెడ్డి,వేముల కళింగ రెడ్డి,గంగుల సత్యనారాయణ,గాడిదల కేత మల్లు,బండారు మల్లయ్య,నద్దునూరి యశోద,చెరుకుపల్లి నాగమణి,సంఘ సీఈవో అనూష,సంఘ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మట్ట వెంకటయ్య గౌడ్

వెల్దండ,మార్చ్,31(జనసముద్రం న్యూస్)ఈరోజు వెల్దండ గ్రామంలో కుమార లాలయ్య మృతి చెందడం జరిగింది.అట్టి విషయం తెలుసుకొని అతని కుటుంబాన్ని వెల్దండ సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ శనివారం పరామర్శించి వారికి 5000/-రూపాయలు ఆర్థిక సహాయంను కొడుకు కుమార్ అంజయ్యకు అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో నాయకులు పుట్ట యాదయ్య, గుద్దటి కష్టాలు, బస్సునమోని చంద్రయ్య ,కుండిగాడి శ్రీను, కాటమోని శ్రీశైలం,బొక్కల చంద్రశేఖర్, కాషారపు కృష్ణ, పుట్ట శివ, మట్ట భారత్,తదితరులు పాల్గొన్నారు.

# జిలుగుల గ్రామంలో నవగ్రహాల ప్రసిస్థాపన

## -నవగ్రహాల విగ్రహాల ప్రదాత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్

ఎల్కతుర్తి మార్చి 30 జన సముద్రం న్యూస్, హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామంలోనీ హనుమాన్ టెంపుల్ లో మూడు రోజులపాటు నవగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం పెద్ద ఎత్తున అంగరంగ వైభవంగా గ్రామ ప్రజలు జరుపుకుంటారని హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని హనుమాన్ టెంపుల్ లో నవగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమానికి నవగ్రహాలను బహుమానం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ మాట్లాడుతూ నేను పుట్టి పెరిగిన ఊరుకు ఏదో ఒకటి చేయాలనే సంకల్పంతో నేడు గ్రామంలోని హనుమాన్ టెంపుల్ లో టెంపుల్ కమిటీ యొక్క సూచనల మేరకు నవగ్రహాలను బహుమానం ఇవ్వడం జరిగిందని.. ఆ ముక్కోటి భగవంతుల దైవ ఆశీస్సులతో మరిన్ని కార్యక్రమాలు చేయడానికి తోడ్పడుతానని తెలిపారు ఈ నవగ్రహాల దేవుళ్ళ ఆశీస్సుతో గ్రామంలోని ప్రజలు పాడి పంటలతో , సుఖశాంతులతో ప్రజలందరూ ఆనందంగా జీవించాలని అభివృద్ధి గా ముందుకు సాగాలని కుటుంబ సమేతంగా హోమ పూజ కార్యక్రమంలో ఆ భగవంతుడునీ వేడుకున్నానము అని , ఆ దైవానుగ్రహ ఆశీస్సులు నాపై ఉండినట్లయితే గ్రామానికి మరింత సేవా కార్యక్రమాలు చేయడానికి ముందు ఉంటానని గ్రామానికి నవగ్రహాలను బహుమానంగా ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ



కార్యక్రమంలో హనుమాన్ టెంపుల్ కమిటీ సభ్యులు గౌరవ సభ్యులు పెద్ది శ్రీనివాస్ రెడ్డి జిలుగుల హనుమాన్ గుడి చైర్మన్ అధ్యక్షులు కత్తిల లింగారావు ఉపాధ్యక్షులు పల్లె రాజయ్య సభ్యులు ముష్కే కుమార స్వామి ఆరెపల్లి సమ్మయ్య తంగళ్ళపల్లి జయ దుగ్యాల లింగారావు సభ్యులు పోతూ లింగారెడ్డి రావుల రాములు గ్రామ సలహాదారులు పెద్దిరాని రావుల ప్రదీప్ రావుల రమేష్ పెద్ది కిషన్ రెడ్డి జోగిరెడ్డి చంద్రయ్య ఆరేపల్లి రాజయ్య మనోహర్రావు గ్రామ ప్రజలు యువతీ యువకులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఓటర్లు...జర సోచాయించండ్రీ మహిళాకవియిత్రి శ్రీమతి మంజుల పత్తిపాటి కవిత రూపంలో ఓటర్లకు చేసిన విజ్ఞప్తి



జనసముద్రం మార్చి 30 బ్యూరో చీఫ్.ఎన్నికలు నగారా మ్రోగిందిరాజకీయ క్రీడ మరలా మొదలైంది..!పకృతిని పది కాలాపాటు కాపాడే నిస్వార్ధమైన నేతను ఎన్నుకొనే సమయం ఆసన్నమైంది..క్షణానికో ముఖం మార్చగల స్వార్ధ నేతలు సభలు సమావేశాల్లో తెగ సందడి చేసే సమయం ఆసన్నమైంది..నేతలు ఇంటి ముంగిట సాగిలబడిపొర్లు దండాలు పెడతూ అన్నిటికీ మేము ఉన్నామంటూ హామీల వర్షంలో తడిసి ముద్ద చేసేసమయం ఆసన్నమైంది..!ఐదు సంవత్సరాలకో సారి తొంగి చూస్తు వచ్చే స్వార్ధ రాజకీయ నాయక మాటల మాంత్రికులు వచ్చే సమయం ఆసన్నమైంది..!పకృతిని పది కాలాపాటు కాపాడే నిస్వార్ధమైన నేతను ఎన్నుకొనే సమయం ఆసన్నమైంది ఓటర్లారా ..!మందుకి, డబ్బుకి దాసోహం కాకుండా భావి తరాల భవిష్యత్తు గురించి ఆలోచిస్తూ...మనం వేసే ఓటు ప్రపంచ పుటాలపైపునాదులు అవ్వాలి .



## దేవరకొండ బార్ అసోసియేషన్ ఎన్నిక అధ్యక్షునిగా గాజుల అంజ నేయులు

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి.30బార్ అసోసియేషన్ ఎన్నికలు స్థానిక కోర్టు అవరణ లో నిర్వహించారు. దేవరకొండ అధ్యక్షునిగా గాజుల అంజ నేయులు ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షుడుగా కర్నాటి సురేష్, జనరల్ సెక్రటరీగామహమ్మద్ శౌకత్ అలి ,జాయింట్ సెక్రటరీ గా చిలివెరు పుష్పలత, కోశాధికారిగా ఇడం రవి కుమార్, స్పోర్ట్స్ ,కల్చరల్సెక్రటరీ గా కోరే శ్రీనివాస్ ఎన్నిక అయినట్లుగా తెలిపారు



## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు

దామరచర్ల మండలం.మార్చి 30.(జనసముద్రం న్యూస్):దామరచర్ల మండలం వాడపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ ఎం.డి యూసుఫ్ రోడ్డు ప్రమాదానికి గురై హైదరాబాద్ నందు దాదాపు 3 నెలలు చికిత్స పొందిన అనంతరం వారి స్వగృహానికి వచ్చారు,విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు వారి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య,యోగక్షేమాలను అడిగి తెలుసుకొని డాక్టర్లు సూచించిన నియమాలను సక్రమంగా పాటించి అత్యంత తొందరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు.వారి వెంట దామరచర్ల జడ్పిటిసి ఆంగోతు లలితా హాతిరాం నాయక్,మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి,దామరచర్ల ఎంపీటీసీ బాలాలక్ష్మీ సత్యనారాయణ,లాల్ అహ్మద్ ఉన్నారు.

## ఓటు మన హక్కు మన బాధ్యత :సోషల్ వర్కర్ శ్రీనివాస్



జన సముద్రం న్యూస్ కరీంనగర్ మార్చ్ 30: కరీంనగర్ లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని దానిని మన బాధ్యతగా వినియోగించుకోవాలని ఉత్వ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని అవినీతి రైత ప్రభుత్వం ఏర్పడాలన్న సుపరిపాలన ఏర్పడాలన్నా మన ఓటు హక్కు ద్వారానే వివరించారు. పోటీలో నిలబడే వ్యక్తులు చూపెట్టే హామీలు కానుకలు తైలాలకు లొంగకుండా నిస్వార్ధంగా నిత్పక్షపాతికంగా అవినీతి రహితమైన వ్యక్తికి సమాజ సేవ చేయాలనే భావన కలిగినటువంటి వ్యక్తికి స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన కలిగినటువంటి వారిని ఒక వర్గానికి ఒక ప్రాంతానికి ఒక కులానికి ఒక మతానికి ఒక కంపెనీకి లేదా కొందరి వ్యాపారులకు అనుకూలంగా ఉన్నటువంటి వ్యక్తిని ఎన్నుకో రాదని, పోటీలో నిలబడిన యొక్క వ్యక్తుల గుణగణాలు నేర చరిత తన వ్యక్తిగత స్వభావాన్ని పరిశీలించి ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ఒక వర్గానికి ఒక ప్రాంతానికి ఒక మతానికి చెందిన వ్యక్తులను ఎన్నుకున్నట్లయితే ప్రజాసేవ ప్రజా సమస్యలు స్థానిక సమస్యలు మరిచిపోయి తన వర్గానికి తన మతానికి తన కులానికి చెందిన వారికి మేలు చేయడం వల్ల సమాజంలోని సమస్యలు యధావిధిగా ఉంటాయి తద్వారా అవసరాలు సమస్యలు జటిలమైతాయి. ప్రజాస్వామ్య పాలన కుంటుపడుతుంది. వర్గ వర్గ పోరు పెచ్చు మీరి అనేక అనర్థాలకు పాలనకు ఇబ్బందులు ఏర్పడతాయి. తద్వారా సమ న్యాయం సామాజిక న్యాయం కొరబడుతుంది. ఏ లక్ష్యం రాజ్యాంగం లో హక్కులు కల్పించాయో ఆ లక్ష్యం నెరవేరక ప్రజాస్వామ్యం, సుపరిపాలన , సమ న్యాయం కరువు అవుతుంది. తద్వారా మనకు కల్పించే భావ ప్రకటన స్వేచ్ఛ నైతిక విలువలు, సమానత్వం సౌభ్రాతృత్వం సామాజిక న్యాయం కురబడుతుంది అందుబాటులో ఉండదు. అవినీతి రహిత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే పక్షపాతంగా జలకు సేవ చేయాలని సంకల్పంతో ముందుకు వచ్చి ఒక మాటలో చెప్పాలంటే సేవ్ అయ్యే మాధవసేవగా భావించే అటువంటి వ్యక్తి ఏ పార్టీకి చెందిన వారైనా ఎన్నుకోవాలని చెప్పడం జరిగింది. విలేకరులు అడిగిన ప్రశ్నకు బదులుగా దేశవ్యాప్త పర్యటన చేయనున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. గతంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఓటు యొక్క ప్రాధాన్యత అవశ్యకత గురించి వివరిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయటం జరిగిందని అప్పుడు రాష్ట్రవ్యాత పర్యటనలు చేశానని చెప్పాడు. సామాజిక న్యాయం సాధనలో భాగంగా తను దేశవ్యాప్త పర్యటన చేయనున్నట్టు వివరించాడు. ఒకవేళ ఎవరూ పోటీలో ఉన్న వ్యక్తులు ఎవరు నిచ్చనట్టయితే నోట ద్వారా తన నిరసనను కూడా తెలియపరచినని ఆ అవకాశం ఎలక్షన్ కమిషన్ అందించిందని సూచించాడు. ప్రజల్ని చైతన్య పరచడం ఓటు హక్కు వివరించడం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో ప్రజల్ని చైతన్య వంతులు చేస్తున్నట్టు అందుగ్గాను తన పర్యటన చేస్తున్నట్టు వివరించాడు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ సర్పంచ్ వేణు గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.30,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన కీ"శే" బత్తుల బిక్షపతి అనారోగ్యంతో మృతిచెందారు.వారి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సర్పంచ్ సుర్వి వేణు గౌడ్ ఆర్థిక సహాయం అందజేశారు.అలాగే వారి కుటుంబానికి అండగా ఉంటానని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపిటిసి దేశం ముత్యాలు గౌడ్,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ మాజీ అధ్యక్షులు కడెం బక్కయ్య,యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు అరిగే పోచయ్య ముదిరాజ్,చీర నాగేష్,ఎరుకలి జంగయ్య,శ్రీరాములు,బాల్ నరసింహ పాల్గొన్నారు.



## 2కె రన్ ను విజయవంతం చేయాలి: కలెక్టర్

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.30,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్లో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హనుమంతు వివిధ నోడల్ అధికారులతో సమావేశమై 2కే రన్ ఏర్పాట్లను సమీక్షించారు.ఓటరు చైతన్యంపై ఏప్రిల్ 2న నిర్వహించే 2కె రన్ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ గంగాధర్,ఆర్డీవో అమరేందర్ పాల్గొన్నారు.



## పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ప్రెస్ మీట్

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.30,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రెస్ మీట్ లో పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థులు క్యామ మల్లేష్,మాజీ ఆలేరు శాసనసభ సభ్యురాలు గొంగడి సునీత మహేందర్ రెడ్డి,మాజీ తుంగతుర్తి శాసనసభ సభ్యులు గాదరి కిషోర్ మరియు భువనగిరి నియోజకవర్గ స్థాయి నాయకులు పాల్గొన్నారు.





## జిల్లాలో పెండింగ్ కేసులను తక్షణమే పరిష్కరిద్దాం

### జిల్లా జడ్జి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 30 జిల్లాలో పెండింగ్ లో ఉన్న వివిధ కేసులను తక్షణమే పరిష్కరిద్దామని,సంవత్సరాల తరబడి కోర్టుకు రాకుండా తప్పించుకు తిరుగుతున్న ముద్దాయిలను వెంటనే కోర్టులో హాజరుపరచాలని, జైల్లో మగ్గుతున్న ఖైదీలను సకాలంలో కోర్టులో హాజరుపరిచి వారి కేసులను కూడా సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుందామని,ఈరోజు జిల్లా కోర్టు ఆవరణలో మహబూబాబాద్ జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ మరియు ఇతర పోలీసు శాఖ అధికారులతో జరిగిన పెండింగ్ కేసుల సత్వర పరిష్కార సమీక్ష సమావేశంలో పాల్గొని ప్రసంగించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర్ ప్రసాద్,ఎక్కువమంది ముద్దాయిలుగా ఉన్న కేసులలో ఒకరిద్దరూ కోర్టుకు హాజరుకాని కారణంగా మిగిలిన వారు సంవత్సరాల తరబడి కోర్టు చుట్టూ తిరగడం వారి కేసు కూడా పెండింగ్ లో ఉండడం జరుగుతుందని తెలిపారు. అలా జాప్యం కాకుండా చూడాలంటే మిగిలిన ముద్దాయిలను సకాలంలో కోర్టుకు హాజరుపరిచి కేసు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ చెప్పడం జరిగింది. అదేవిధంగా పోలీస్ వారు కోర్టులో చార్జిషీట్ ఫైల్ చేయు విధానం మరియు పంచనామా రాయు విషయమై తగు సూచలు చేయడం జరిగింది.కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ సురేష్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మౌనిక,అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి,జిల్లా కోర్టు పరిపాలనాధికారి క్రాంతి కుమార్,సూపరింటెండెంట్ అమరేందర్,జిల్లా కోర్టు పిపి చిలకమారి వెంకటేశ్వర్లు, ఫోక్సోకోర్ట్ పి పి పద్మాకర్ రెడ్డి, మహబూబాబాద్ మరియు తొర్రూరు డివిజన్ల డి.ఎస్.పీ లు,సర్కిల్ ఇన్స్పెక్టర్స్, స్టేషన్ హౌస్ ఆఫీసర్స్, కోర్ట్ కానిస్టేబుల్స్ కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అధికారం అడ్డుపెట్టుకొని దోచుకున్న బీఆర్ఎస్ నేతలను ప్రజలు క్షమించరు

**అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసి ప్రజలను పీల్చి పిప్పి చేసిన బీఆర్ఎస్ నేతల నిజస్వరూపాన్ని బయటపెడతాం**

**అధికార కాంగ్రెస్ పార్టీలో చేరే ప్రయత్నాలను అడ్డుకుంటాం**

**ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ ను భారీ మెజార్టీ తో గెలిపిస్తాం**

**జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ అడ్వకేట్ బోడేపూడి విఠల్ రావు**



కామేపల్లి జనసముద్రం మార్చి 30 అధికారం ఉన్నప్పుడు దాన్ని అడ్డుపెట్టుకొని అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారని ప్రజలను దోచుకున్న బీఆర్ఎస్ పార్టీ నేతలను ప్రజలు క్షమించరని కచ్చితంగా శిక్షిస్తారని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ అడ్వకేట్ బోడేపూడి విఠల్ రావు వెల్లడించారు. శనివారం కొత్త లింగాల లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలం అధికారాన్ని అడ్డం పెట్టుకొని అన్ని వ్యవస్థలను అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారని అరాచకాలు చేశారని మండలంలో మండలంలో మద్యం భూముల దందా, కాంటాక్టర్ ల అవతారం ఎత్తి దోపిడీ పాల్పటారని ఆరోపించారు. అధికారాన్ని అండగా పెట్టుకొని ప్రజా నాయకులు అని చెప్పుకుంటూ ప్రజల ఆస్తులు దోచుకున్నారని మీరు చేసిన అరెస్ట్ కాలు వీరు చేసిన అరాచకాలను ప్రజలు మర్చిపోలేరని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ మండల నేతలు మాఫియా అవతారం ఎత్తి మండలం శాసించి మండలాన్ని శాసించి అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసి ప్రజలనుపిల్చి పిప్పి చేసిన బీ టిఆర్ఎస్ నేతల నిజ స్వరూపాన్ని బయటపెడతామని అన్నారు. తమన్న తమ అన్న బోడేపూడి రమేష్ బాబు పేరు చెప్పుకొని ఆయన ఆయన వారసులమని చలామణి అవుతున్న వారికి బుద్ధి చెప్తామని అన్నారు. బోడేపూడి వారసులు తామవుతామని ఇతరులు ఎలా అవుతారని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇప్పటికి మూడు పార్టీలు మారాడని సిద్ధాంతం కోసం కాకుండా తన స్వలాభం కోసం పార్టీలు మారడం ఆయనకు ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. మండలంలో బి ఆర్ బి ఆర్ ఎస్ నేతలు చేసిన అవినీతిపై బహిరంగంగా చర్చించడానికి తాము సిద్ధంగా ఉన్నామని బీఆర్ఎస్ నేతలు సమయం, తేదీ, స్థలం చెప్పాలని సవాల్ చేశారు. అధికారం లేకుంటే బ్రతకలేమని ఆలోచనకు వచ్చిన బీఆర్ఎస్ మండల నేతలు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నారని వారిని అడ్డుకుంటామని తెలిపారు. మహబూబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## మాజీ ఎంపీటీసీ సతా కోటి వీరనాగులు మృతి తీరని లోతు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్

కామేపల్లి మండలం జనసముద్రం మార్చి 30 కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సతాకోటి వీరనాగులు యాదవ్ గత కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ గుండె సంబంధిత వ్యాధితో మరణించారు. వారి భౌతిక కాయాన్ని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కుటుంబ సభ్యులతోపాటు సందర్శించి పూల మాల వేసి నివాళు లర్పించి అంత్యక్రియలో పాల్గొన్నారు. వీర నాగులు యాదవ్ మరణం తనకు వ్యక్తిగతంగా తీరని లోటు అని, నేను చేసే కార్యక్రమాలలో అనేకసార్లు నాకు సలహా ఇచ్చి తోడ్పాటు అందించిన వ్యక్తిగానే కాకుండా ముచ్చర్ల గ్రామ ప్రజలందరికి రాజకీయ పక్షపాతం లేకుండా గ్రామాన్ని అభివృద్ధి చేశారని అందరికీ తీరని శోకసముద్రం మిగిల్చారని గద్గద స్వరంతో ఆవేదన వ్యక్తం చేశారు . వారి ఆత్మకు శాంతి చేకూరాలని తెలియజేశారు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి మండలం నుండి మరియు జిల్లా వ్యాప్తంగాసిపిఐ, టిడిపి, టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల ప్రముఖులు మరియు అన్ని కుల సంఘాల ప్రజాసంఘాల అభిమానులు మరియు భారీ ఎత్తున బంధువులు స్నేహితులు గ్రామ ప్రజలు అంత్యక్రియలో పాల్గొన్నారు.



## పట్టుబడ్డ చైన్ స్నాచర్

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.30,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం హన్మాపురం గ్రామంలో చైన్ మ్యాచింగ్ దొంగ పట్టుబడ్డాడు. పోలీసుల వివరాల ప్రకారం భువనగిరి మండలం అనంతారం ఎక్స్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా బొమ్మలరామారం మండలం ఫకీర్ గూడెంకి చెందిన గంగాదేవి సాగర్ ను అదుపులోకి తీసుకొని విచారించగా నేరం ఒప్పుకున్నట్లు ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు. నిందితుడు నుండి పుస్తెలతాడు,బైక్,ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.



## టీ ఎమ్ హెచ్డి అధ్యక్షునికి స్వాగతం పలికిన తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్ర ఆంజనేయులు

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి.30తెలంగాణ మాదిగ హక్కుల దండోరా గౌరవనీయులు రాష్ట్ర అధ్యక్షులు మొండికత్తి లింగన్న నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం విచ్చేసిన సందర్భంగా వారికి ఘన స్వాగతం పలుకుతూ సాల్వతో సత్కరించిన టీఎంహెచ్డీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర ఆంజనేయులు మరియు కొండ మల్లె పల్లి మండల అధ్యక్షులు బుడిగపాక ఇద్దయ్య సీనియర్ నాయకులు పోలేపాక ముత్యాలు పాల్గొన్నారు

## 4వ రోజుకు చేరుకున్న ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారం

**-9వవార్డులో విస్తృతంగా పర్యటిస్తు..ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే నాని**

**-మంగళ హారతులు... పూల వర్షం కురిపిస్తూ...వీధి వీధినా బ్రహ్మరథం పడుతూ ఎమ్మెల్యే నానికు స్వాగతం పలికిన ప్రజానీకం**

**-గుడివాడ అభివృద్ధిని అడ్డుకునేలా టిడిపి నేతలు కోర్టులకు వెళ్లారు**



-ఐదేళ్లుగా మంచి చేస్తున్న సీఎం జగన్ ప్రభుత్వానికి ప్రజలందరూ మద్దతుగా నిలవాలి...

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మార్చ్.30.గుడివాడ పట్టణంలో ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారం నాలుగో రోజుకు చేరుకుంది . పట్టణంలోని తొమ్మిదవ వార్డులో శనివారం ఎమ్మెల్యే నాని తన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే కొడాలి నానికు భీమేశ్వర స్వామి వారి దేవస్థానం వెనుక గేటు వద్ద వార్డు ఇంచార్జ్ జోగా కిషోర్ , వైఎస్ఆర్సిపి నాయకులు గజమాలలతో ఘన స్వాగతం పలికారు. శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం,జైన్ ప్రార్థనా మందిరాల్లో ఎమ్మెల్యే కొడాలి నాని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జైన్ సత్రంలో ఎమ్మెల్యే నానితో సంఘ పెద్దలు సమావేశం అయ్యారు, జైన్ భవన్ నిర్మాణానికి సహకరించాలని సంఘ పెద్దలు ఎమ్మెల్యే నానికు విజ్ఞప్తి చేయగా... వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంఘీయులకు అనుకూలంగా ఉన్నచోట భవన నిర్మాణానికి సహకరిస్తానని ఎమ్మెల్యే నాని భరోసా ఇచ్చారు. అనంతరం ప్రచారంలో భాగంగా స్వర్ణకార చేతి వృత్తుదారులు తమ సమస్యలను ఎమ్మెల్యేల దృష్టికి తీసుకురాగా, చేతి వృత్తుదారులను ప్రోత్సహించేలా జగనన్న ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. శ్రీనివాస సెంటర్ రిక్షా కార్మికులు ప్రచారంలో ఉన్న ఎమ్మెల్యే నానిను కలిసి తమ సమస్యలు తెలియచేశారు,కార్మిక వర్గాలకు తాను అన్నివేళలా మద్దతుగా ఉంటానని, తనను కలిసిన కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే నాని హామీ ఇచ్చారు. అనంతరం ప్రజలకు అభివాదం చేస్తూ పాదయాత్రగా ప్రచారాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నానికు, వీధి వీధినా మంగళ హారతులతో మహిళా సోదరీమణులు స్వాగతం పలికారు. వివిధ వర్గాల ప్రజానీకంతో మమేకమవుతు ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే నానీకు వివిధ రూపాల్లో ప్రజానీకం తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే నానిను తమ ఇళ్లలోకి ఆహ్వానిస్తూ ఆత్మీయ ఆతిథ్యం ఇస్తున్నారు. వీధి వీధినా పూల మాలలు, శాలువాలతో ఎమ్మెల్యే నానీకు ప్రజానీకం స్వాగతం పలుకుతున్నారు. పలు ప్రాంతాల్లో అభివాదాలు చేస్తున్న చిన్నారులతో ఎమ్మెల్యే కొడాలి నాని ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ గుడివాడ శివారు ప్రాంతాల్లో పెరుగుతున్న అపార్ట్మెంట్ కల్చర్, టిడ్కో కాలనీ నిర్మాణం దృష్ట్యా గుడివాడకు నలు దిక్కులా ఉన్న వలివర్తిపాడు , బొమ్ములూరు, బిళ్ళపాడు, మల్లాయిపాలెం, భూషణ గుల్ల గ్రామాలను గుడివాడ పురపాలక సంఘంలో విలీనం చేసేలా అసెంబ్లీలో చట్టం తీసుకువస్తే, మాజీ ఎమ్మెల్యే రావి, గుడివాడ టిడిపి అధ్యక్షులు రాంబాబు, రమేష్ చౌదరి కోర్టులకు వెళ్లి గ్రామాలు విలీనం కాకుండా అడ్డుకున్నారన్నారు. విరు చేసిన పనుల వల్ల గుడివాడ పురపాల సంఘ ఎన్నికలు నిలిచిపోవడమే కాక, ప్రజలు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఎమ్మెల్యే నాని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఏమైపోయినా పర్వాలేదు, మాకు అధికారం కావాలనుకునే వారికి కుక్క కాటుకు చెప్పు దెబ్బలా.... ఎన్నికల్లో ప్రజలు గట్టి గుణపాఠం చెప్పాలని ఎమ్మెల్యే నాని పిలుపునిచ్చారు. ప్రజల కోసం మంచి చేసిన సీఎం జగన్ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు మద్దతుగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్, జిల్లా యూత్ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, సీనియర్ నాయకులు పాలేటి చంటి, దుక్కిపాటి శశి భూషణ్, జిల్లా అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డి, జడ్పిటిసిలు గోళ్ళ రామకృష్ణ ,కందుల దుర్గా కుమారి,ఎంపీపీలు పెయ్యల ఆదాం,గద్దె పుష్పరాణి,కొడాలి సురేష్, వైస్ ఎంపీపీలు బొట్టు నాగలక్ష్మి,పూడి సుధాకర్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల భాస్కరరావు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ,ఉపాధ్యక్షుడు అలిబెగ్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్, బిసి సెల్ అధ్యక్షుడు నైనవరపు శేషు బాబు, పట్టణ యాదవ సంఘం అధ్యక్షుడు డోక్కు రాంబాబు, యువత రాష్ట్ర కార్యదర్శి అద్దేపల్లి పురుషోత్తం,ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేండా చంద్రాపాల్, వైయస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర నాయకులు తులిమిల్లి యషయ్య,వికలాంగుల విభాగ రీజినల్ కో ఆర్డినేటర్ దొండపాటి మదుకిరణ్, మహిళా విభాగ అధ్యక్షురాలు మాదాసు వెంకటలక్ష్మి, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ నగుళ్ల సత్యనారాయణ,9వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జోగ సూర్య ప్రకాషరావు, జోగా కిషోర్, గొర్ల శ్రీను, గంది వెంకటరమణ, పైడిపాటి శ్రీనివాసరావు, చందగ కృష్ణ, రామకృష్ణ, గాదే మోహన్, జోగా రాఘవ, సూర్యనారాయణ,చింతా జ్యోతి,రజనీ, శైలజ, అశోక్ జైన్,మహేష్ జైన్, పల్లంట్ల శ్రీను, గాదె మోహన్ బాబు,కీర్తి కుమార్ జివావత్ ,సిరిగుడి శ్రీనివాసరావు, నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంపటి సైమన్, షేక్ సయ్యద్ ,కోంకితల ఆంజనేయ ప్రసాద్,తోట శివాజీ, చుండురి శేఖర్, అగస్త్యరాజు కృష్ణమోహన్, రమణ కుమార్, కృష్ణ కిషోర్ ,కట్టా రాంబాబు, కే.రవీ ,వీరిశెట్టి నరసింహారావు, జోగా నాగేశ్వరరావువెంపల అప్పారావు,రావులకొల్లు సుబ్రమణ్యం,రావుల కొల్లు నాగమల్లేశ్వర రావు,మండాది శ్రీను, పర్వతనేని ఆనంద్,అడపా పండు , పంచకర్మ వెంకట్,మహమ్మద్ ఖాసిం అబూ, అబ్దుల్ రజాక్,వడ్లాని సుధాకర్,జ్యోతుల శ్రీను,జ్యోతుల సత్యవేణి, మూడేడ్ల ఉమా,దారం నరసింహారావు, మొండ్రు వెంకటేశ్వరరావు,సింగిరెడ్డి గాగారిన్, వంగపండు బ్రహ్మాజీ,లోయ వరాలు, మాదాసు వెంకటలక్ష్మి,లోయ రాజేష్,రిటైర్డ్ సిఐ పి.వెంకట్రావు, నల్లమోతు జగదీష్, స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మహేష్ కలపాల కిరణ్,గానుగుల ఆనందమురళి, చందరాల హరి రాంబాబు, తోట రాజేష్, గుదే రవి, పూడి సుధాకర్, మూడేడ్ల రామారావు,డాక్టర్ ఆర్కె, తోట సాయి, జ్యోతుల మణికంఠ,జూనియర్ జమదగ్ని,నిరుడు ప్రసాద్,బొండాల శ్రీను, అసిలేటి అర్జునరావు, గంటా శ్రీను, ఘంటా సురేష్, కొత్తూరి లక్ష్మీనారాయణ,అల్లం రామ్మోహన్రావు, అడబాల అప్పారావు,దుడ్డు చిన్నా,గొల్ల సోమేశ్వరరావు, జహృద్దిన్, ఖాదర్ బేగ్, సత్తిరెడ్డి, గంటా చంద్రశేఖర్,రజాక్ భాష,పెద్ది రమణ,పిడుగు శ్రీను, చౌటపల్లి కళ్యాణ్, వినోద్, పొట్లూరి మురళి, మామిళ్ల ఎలీషా,%ఎజం% శ్యామ్ కుమార్, కలపాల నాగులు,గొకరకొండ హరినాద్,పుల్లేటికుర్తి కృష్ణ,నల్లూరి శ్రీనివాసరావు, తాళ్లూరి ప్రశాంత్,కొండపల్లి కుమార్ రెడ్డి,పప్పు యాదవ్, వంగపండు బ్రహ్మాజీ, తోటా నాగరాజు, కందుల నాగరాజు, కొండపల్లి చంద్రశేఖర్ రెడ్డి, పిల్లి బెనర్జీ, కొండపల్లి కుమార్ రెడ్డి,సర్దార్ బెగ్, కంచర్ల జగన్,రవి స్వీట్స్ మోహన్, ఎండి యాకూబ్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ అబ్దుల్ రహిం, ఎండి సాలెహా,కొండపల్లి శ్రీనివాసరెడ్డి, క్రేన్ బాబి,కంచర్ల జగన్, దేవరపల్లి కోటి, లోయ కన్నా,యార్లగడ్డ సత్యభుషన్, కోటప్రోలు నాగు,సాల్ట్ బాబ్జి,జొన్నలగడ్డ అజయ్,బెజ్జం సువర్ణ బాబు,పసలాది శేఖర్, దోమ రఘు,మచ్చా పద్మ, రేమల్లి దాస్ కుమార్,కుంభం నాగమణి,దారం కాంచన కుమారి, శేషం నిర్మల , కొండా నాగమయ్య,గిరి బాబాయ్ ,పాలడుగు రామ్ ప్రసాద్, పలు గ్రామాల ప్రజాప్రతినిధులు,గుడివాడ నియోజకవర్గ పరిధిలో గుడివాడ టౌన్, రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ విభాగాల నాయకులు, కొడాలి నాని అభిమానులు, పెద్ద సంఖ్యలో ప్రజానీకం పాల్గొన్నారు.

## నేడు మాచర్ల లో జరుగనున్న వడియరాజుల ఆత్మీయ సమావేశం

**హాజరుకానున్న లావు, జూలకంటి**



జనసముద్రంన్యూస్, మార్చి 30, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల.నేడు అనగా 31.3.24 ఆదివారం పట్టణంలోని నరిశెట్టి కళ్యాణ మండపం లో వడియ రాజుల ఆత్మీయ సమావేశం జరుగుతుందని మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి నర్సరావుపేట టీడీపీ అభ్యర్థి లావు కృష్ణ దేవరాయలు మరియు మాచర్ల నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. అలాగే టీడీపీ ముఖ్యనాయకులు పాల్గొంటున్నారు.కావున నియోజకవర్గం లోని వడ్డెర కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ వడ్డెర సాధికార సమితి సభ్యులు పాల్గొన్నారు.



## మూగజీవులకు త్రాగునీటి వసతి కల్పించండి. డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్

జనసంద్రం న్యూస్ ఏలూరుటౌన్ రిపోర్టర్ మార్చి 30ఏలూరు :త్రాగునీటి కోసం మూగజీవులు గ్రామాలలో ఇబ్బంది పడుతున్నాయని జంతువులకు త్రాగునీటి వసతి కల్పించి జంతువులను ఆదుకోవాలని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాధ్ పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జరిచేసారు. శనివారం తన కార్యాలయంలో సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు డీపీఓ చేసారు. వేసవి తాకిడి ఎక్కువగా ఉండడం, భూగర్భ జలాలు తగ్గడం, గ్రామాలలో చెరువులు నిండుకుండడం వలన సమస్య జటిలంగా మారిందని గ్రామాలలో మూగజీవుల కోసం ఏర్పాటు చేసిన త్రాగునీటి తొట్లెలను పునరుద్దరించి జంతువుల కోసం త్రాగునీటి వసతి కల్పించాలని అన్నారు. చెత్త, ఎండుటాకులు, మురికితో ఉన్న తొట్లెలను శుభ్రపర్చి నీటితో నింపాలని ఇది వేసవి ప్రణాళికలో భాగమని గుర్తుచేసారు. లైవ్ స్టాక్ రికార్డు ప్రకారం జిల్లాలో రెండు లక్షల ఆవులు, ఐదు లక్షల గేదలు, ఐదున్నర లక్షల గొర్రెలు, రెండు లక్షల మేకలు ఉన్నాయని గుర్తుచేస్తూ పాడి పశువులు మనజాతి సంపదని, పల్లె సంస్కృతిలో భాగమైన పశువులను సంరక్షించే భాద్యత అందరిదని డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్ అన్నారు. ఈ కార్యక్రమాన్ని డి.యల్.పి.ఓలు, విస్తరణ అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.



## ప్రశాంత, సమర్ధవంతంగా ఎన్నికల నిర్వహనే లక్ష్యం. మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

జనసముద్రం న్యూస్, పార్వతీపురం మన్యం జిల్లా. 30 మార్చి 2024. రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా, సమర్థవంతంగా నిర్వహించాలన్నదే లక్ష్యంగా అవసరమైన శిక్షణను అందించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. ఇ.వి.ఎమ్ గోడౌన్ ను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు సమర్థవంతంగా, పటిష్టంగా నిర్వహించేలా ప్రతీ నియోజక వర్గంలో ఈ.వి.ఎమ్, వి.వి ప్యాట్ లపై శిక్షణ అందించనున్నామని అన్నారు. దీని కొరకు నియోజక వర్గ స్థాయిలో ఆరు ఈ.వి.ఎమ్ ల చొప్పున అందించనున్నామని తెలిపారు. ఈ. వి.ఎమ్ లపై ఎటువంటి సందేహాలు ఉన్నా వాటిని నివృత్తి చేసి ఎన్నికలు సాఫీ గా జరిగే విధంగా చర్యలు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. ఈ.వి.ఎమ్ ల శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహణకు అందరూ సహకారం అందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

### కంట్రోల్ రూమ్ పనితీరు పరిశీలన

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ పనితీరు, నిఘాను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వెబ్ కాస్టింగ్ ద్వారా ఆంధ్రా – ఒడిస్సా సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ల వద్ద వాహనాల తనిఖీలను పరిశీలించారు. జి.పి. ఎస్. సిస్టం తో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల వాహనాలు ఉన్న ప్రదేశాల పర్యవేక్షణను, ప్రసార మాధ్యమాలు ద్వారా సోషల్ మీడియాలో ప్రసారమౌతున్న కార్యక్రమాల్లో యాడ్ వర్క్ వార్తలపై నిఘా, సి – విజల్ ఫిర్యాదుల నమోదు, తదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక,కంట్రోల్ రూం ఇన్ ఛార్జ్ అధికారి, ఎస్డిసి ఆర్ వి సూర్యనారాయణ, టిడిపి, లోక్ సత్తా, జె ఎస్ పి రాజకీయ పార్టీ ప్రతినిధిలు జి .వెంకట నాయుడు, కె . పాపా రావు, పి.శ్రీనివాస్ రావు, ఇన్చార్జి డి అర్ ఓ జీ.కేశవ నాయుడు, తాసిల్దార్ కె.ఆనందరావు, డిప్యూటీ తాసిల్దార్ వెంకట రమణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వి.రామ కృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రచారంలో జనసేన బిజెపి టిడిపి టిడిపి ఉమ్మడి అభ్యర్థి చెర్రీ బాలరాజు

జన సముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి 30-3 2024 ఏలూరు జిల్లా కోయ్యాలగూడెం మండలం పరింపూడి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా టీడీపీ జనసేన బీజేపీ ఉమ్మడి అభ్యర్థి చిర్రి బాలరాజు పర్యటించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో గ్రామస్తులను సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. తమ గ్రామంలో స్మశానవాటిక లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు వివరించడం జరిగింది. దీనికిగాను ఉమ్మడి పార్టీలు అధికారంలోకి వచ్చిన వెంటనే తప్పకుండా నెరవేరుస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి చిర్రి బాలరాజు వారికీ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు కమిటీ సభ్యులు జిల్లా కార్యదర్శి గడ్డమనుగు కుమార్ పాల్గొన్నారు.





## శ్రీ సీతారాముల.. ఆలయ పారంభోత్సవ పూజా కార్యక్రమంలో... పాల్గొన్న "టిడిపి యువ నాయకులు" ముక్క సాయి వికాస్ రెడ్డి "సతీమణి" శిరీష వారు

### భక్తుల నడుమ అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ సీతారాముల" గుడి ప్రారంభోత్సవ పూజా కార్యక్రమం



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ :- మార్చ్ 30 జనసముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబులవారిపల్లి మండలం , కోర్లకుంట పంచాయతీ , కోర్లకుంట గ్రామం లోని "శ్రీ సీతా రాముల ఆలయం" నూతన ప్రారంభోత్సవ పూజ కార్యక్రమంలో పాల్గొని శ్రీ సీతా రాముల వారినీ సతీ సమేతంగా దర్శించుకున్న రైల్వే కోడూరు టిడిపి ఇంచార్జ్ శ్రీ ముక్కారూపానంద రెడ్డి గారి తనయుడు "ముక్కా సాయి వికాస్ రెడ్డి" సతీమణి "శిరీష వారు".... ఈ కార్యక్రమంలో వి.పి వెంకట్ రెడ్డి, వి.పి సుధాకర్ రెడ్డి, వి.పి చిన్న సుధాకర్ రెడ్డి, వి.పి సిద్ధారెడ్డి, ముక్క మల్లికార్జున్ రెడ్డి, వి.పి శివారెడ్డి, వి.పి వెంకటసుబ్బారెడ్డి, వత్తలూరి శివారెడ్డి,వాసుదేవా రెడ్డి, %ఎ%,వేణు గోపాల్ రెడ్డి ,%ఎ% శంకర్ రెడ్డి, ముక్క జైహింద్ రెడ్డి, వత్తలూరి సిద్ధారెడ్డి,బత్తిన వేణుగోపాల్ రెడ్డి,నారపరెడ్డి రాజారెడ్డి, సర్పంచ్ అరవ శ్రీధర్, సాలవ రమణ రాజు, అన్నెపు మహేష్, పొలసాని కిరణ్ కుమార్, జగదీశ్వర్ రెడ్డి, ముక్కా రజనీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సాయి అన్నను, తమ్ముడు మధును గెలిపించి జగన్మోహన్నుడికి బహుమతి ఇద్దాం

### మానుగుంట మహీధర్ రెడ్డి శాసనసభ్యులు

కందుకూరు జనసముద్రం న్యూస్ మార్చి 30 కందుకూరు :నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి విజయసాయిరెడ్డి కందుకూరు వైఎస్ఆర్సిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ రావు లను పరిచయం చేస్తూ గౌరవ శాసనసభ్యులు మానుగుంట మహిధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ పరిచయ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడిన మానుగుంట మహీదర్ రెడ్డి వైసీపీ కార్యకర్తలు మానుగుంట అభిమానులు అందరూ ఏకమై పార్లమెంట్ అభ్యర్థి విజయ సాయన్నను, కందుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదనను అత్యధిక మెజార్టీతో గెలిపించి యువ ముఖ్యమంత్రి సంక్షేమ రథసారథి అభివృద్ధి ప్రదాత దివంగత నేత రాజశేఖర్ రెడ్డి తనయుడు జగన్మోహను రెడ్డికి బహుమతి అందించాలని కార్యకర్తల హర్షద్వానాల మధ్య ప్రకటించారు. వైయస్సార్ కుటుంబ సభ్యుల మైన మనందరం పార్టీ అభ్యర్థులను గెలిపించి గౌరవ మర్యాదలను పెంపొందించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలిపారు. గత నాలుగు దశాబ్దాలుగా అండగా ఉన్న అభిమానులు నాయకులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను, మా కుటుంబానికి తోడునీడగా ఉండి సహకరించిన అందరికీ పాదాభివందనం చేస్తున్నాను అని భావోద్వేగంతో మాట్లాడారు. మన మీద నమ్మకముతో జగనన్న బీసీ సామాజిక వర్గ నేతను మన నియోజకవర్గానికి పంపారు. బుర్ర మధుసూదన్ ను గెలిపించి ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుందాం కార్యకర్తలందరూ ఐక్యంగా పనిచేసి వైసీపీ జెండాను ఎగరేద్దాం అని అన్నారు. విజయ్ సాయి రెడ్డి అన్న లాంటివాడు, బుర్రా మధుసూదన్ తమ్ముడు లాంటివాడు వారి గెలుపు మనకు ప్రతిష్టాత్మకమని ఈ సందర్భంగా తెలిపారు

# జెండా మోసిన వారికి హ్యాండ్ ఇచ్చిన చంద్రబాబు




చిట్వేలి జనసముద్రం మార్చి 30 అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం సుదీర్ఘ రాజకీయ అనుభవం అపార చాణిక్యుడు 14 సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు కి జెండాలు మోసిన కార్యకర్తకు వారికి న్యాయం చేయడమే అపవాది ఉంది ముఖ్యంగా గత 10 సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గంలో బలపడడానికి శక్తి వంచన లేకుండా కృషిచేసిన బత్యాల చెంగల రాయుడు నేడు ఆయనకు జరిగిన అన్యాయంపై కార్యకర్తలలో తీవ్ర అగ్రహారం ఉన్నాయి రాజంపేట నియోజకవర్గంలో నాన్ లోకల్ గా వెళ్లి అందరి బంధువుగా ఆత్మబంధువుగా ప్రతి కార్యక్రమానికి హాజరై సొంత మనిషి అనిపించుకున్న అలాంటి వ్యక్తికి చంద్రబాబు చేసిన అన్యాయం పట్ల స్థానిక కార్యకర్తలు రగిలిపోతున్నారు నమ్మిన వారికి మోసం చేసే అలవాటు బాబుకు ఉందని అపవాదు ఉంది అది నిజమేమోనని ప్రజలు చర్చించుకుంటున్నారు బత్యాల ప్రభావం కేవలం రాజంపేట లోనే కాదు కోడూరు రాజకీయాలలో ఆయన పెద్దన్న పాత్ర పోషించే సత్తా ఉన్న నాయకుడని అలాగే తిరుపతి రాజకీయాలను కూడా కొద్దిగా ప్రభావితం చేయగల వ్యక్తి అని అలాంటి వ్యక్తికి నిజంగా ఇలాంటి శిక్ష వేయడం బాధాకరమని ఇంకా ఐవీఆర్ఎస్ సర్వేలను పట్టుకుని కంప్యూటర్ల ముందు కూర్చుని నిర్ణయాలు తీసుకుంటే తర్వాత జరిగే నష్టాన్ని అంచనా వేయడం కష్టతరం అవుతుందని నిజమైన తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు తీవ్ర ఆక్రోషం వెళ్లగకుతున్నారు అలాగే గత 20 సంవత్సరాల నుండి పార్టీని అంటిపెట్టుకొని పార్టీ కార్యకర్తలకు అనునిత్యం అండగా ఉంటూ పార్టీని కోడూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకుల్ని కూడా ప్రస్తుతం చంద్రబాబు విలువ ఇవ్వడం లేదేమోనని కార్యకర్తలలో ఉంది చంద్రబాబుకి డబ్బుంటేనే రాజకీయాలు చేయొచ్చని ఆలోచన ఉన్నట్లు ఉంది ఏమో అని ప్రస్తుతం డబ్బున్న వారికే పదవులు కట్టబెట్టడం తీవ్ర విమర్శలకు తావిస్తుంది అధికారపక్ష నాయకుడు పేద ప్రజల పాలిట ఆపద్బాంధవుడు సంక్షేమ కార్యక్రమాల సృష్టికర్త ముఖ్యమంత్రి జగన్ కష్టమైనా నష్టమైన తన నమ్ముకున్న వారికి తన పార్టీకి అన్యాయం జరిగిన నాయకులకు న్యాయం చేయడంతో పాటు కార్యకర్తలను కూడా ఆదుకుంటాడు అని బలమైన అభిప్రాయం ప్రజలలో వ్యక్తమవుతున్నది రిజర్వేషన్ నియోజకవర్గంలో కూడా ప్రజా సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేసే యోధుడు పార్టీ ప్రచారాల కోసం అభివృద్ధి కోసం తనదైన శైలిలో కృషి చేసే నాయకుడు కార్యకర్తలకు అండగా ఉంటూ గత పది సంవత్సరాల నుంచి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన నరసింహ ప్రసాద్ కు కూడా సరైన న్యాయం జరగలేదని 2019 ఎన్నికల్లో ఓటమి తర్వాత నియోజకవర్గ ప్రజల్ని వదలకుండా పార్టీని వదలకుండా తెలుగుదేశం కార్యకర్తలను వదలకుండా ప్రతి ఒక్క కార్యక్రమానికి హాజరవుతూ తెలుగుదేశం ప్రజల్లో మన్నన పొందుతూ 2024 ఎన్నికల్లో కచ్చితంగా ఎమ్మెల్యే అభ్యర్థి పంతగాని నరసింహ ప్రసాద్ అని నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్క తెలుగుదేశం కార్యకర్త అనుకున్నాడు . కానీ అందరూ అంచనాలకు విరుద్ధంగా ఉమ్మడి పార్టీ అని ఉమ్మడి అభ్యర్థి అని యనమల భాస్కరరావుకి టికెట్ కేటాయించటం తెలుగుదేశం పార్టీ నమ్ముకున్న వారికి అన్యాయం చేసిందంటూ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం అవుతుంది. సంవత్సరాలు నుండి పార్టీని అంటిపెట్టుకొని ఉన్నటువంటి వ్యక్తులకి కోడూరు నియోజకవర్గం రాజంపేట నియోజకవర్గంలో జరిగినటువంటి సందర్భం చూస్తే పార్టీని నమ్ముకుని జెండాలు మోసే వారికి ఎంతవరకు న్యాయం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ కార్యకర్తల లో తీవ్ర అలజడి వ్యక్తం అవుతున్నది ఇప్పటికైనా స్పందించి చంద్రబాబు సీనియర్లకు విలువ ఇవ్వాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. 2024 ఎన్నికల్లో అయినా విడిపోయిన జిల్లాల ప్రభావం వల్ల కోడూరు ,రాజంపేట , తెలుగుదేశం పార్టీ కచ్చితంగా గెలుస్తుందని కార్యకర్తలు నాయకులు ప్రజలు ఎంతో ఉత్సాహంగా ఎదురు చూస్తా కానీ ఇలాంటి సందర్భంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకున్న నిర్ణయం వల్ల రాజంపేట, కోడూరు, అసెంబ్లీ స్థానాలను వైసిపి అభ్యర్థులకు గెలుపును బంగారు పళ్లెంలో పెట్టించినట్టు ఉందని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు రాజంపేట కోడూరు స్థానాలపై తగు చర్య తీసుకొని బలంగా అసెంబ్లీ అభ్యర్థులకు బత్యాల చెంగల్రాయుడికి, పంతగాని నరసింహ ప్రసాద్ కి టికెట్ కేటాయించి తెలుగుదేశం జెండా ఎగురువేయాలని ప్రజలు తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు భావిస్తున్నారు.

# టిడిపితోనే ప్రతి ఇంటికి ఉచితంగా గ్యాస్ సిలిండర్లు

### జ్యోతుల లక్ష్మీదేవి



గోకవరం జన సముద్రం న్యూస్ మార్చి 30 సైకిల్ గుర్తుకు ఓటు వేసి జ్యోతుల నెహ్రూ ను అత్యంత మెజార్టీతో గెలిపించాలని నెహ్రూ కోడల అయినటువంటి జ్యోతుల లక్ష్మీదేవి, మనవడు అనీష్ నెహ్రూ గోకవరం మండలంలో చేపట్టిన ప్రచారం ఐదవ రోజుకు చేరుకుంది. శనివారం నాడు గంగంపాలెం గ్రామంలో టిడిపి నాయకులు, జనసేన నాయకులతో కలసి వీరి యొక్క ప్రచారం జోరుగా సాగింది. ఈ సందర్భంగా లక్ష్మీదేవి, అనీష్ నెహ్రూ ఇంటింటికి తిరుగుతూ వైసీపీ పాలలో ప్రతీ గ్రామంలో అభివృద్ధి కుంటుబడిందని, నెహ్రూకు ఓటు వేస్తే మరల అభివృద్ధి గాడిలో పడి ప్రతీ గ్రామం ప్రగతి పథంలో పరుగులు తీస్తుందని వారు తెలిపారు. అదేవిధంగా టిడిపి జనసేన మమ్మడి మేనిఫెస్టోలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది. పెరిగిన గ్యాస్ సిలిండర్ల అధిక రేట్లతో ప్రతీ కుటుంబానికి ఆర్థిక భారం పెరిగిందని, టిడిపి జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడితే ప్రతీ కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వబడునని ఆమె తెలిపారు. అదేవిధంగా మహిళా శక్తి లో భాగమైనటివంటి తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గురించి మహిళలకు వివరించడం జరిగింది.యువగళం ద్వారా డిగ్రీ చదువుకున్న ప్రతీ నిరుద్యోగికి ప్రతి నెలా మూడు వేల రూపాయలు చొప్పున అందించబడునని ఆమె వివరించారు. రాష్ట్రం బాగుపడాలంటే టిడిపి జనసేన బిజెపి కూటమి అధికారంలో రావాలని తద్వారా భావితరాల భవిష్యత్తుకు బంగారు బాట పడుతుందని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# ఉమ్మడి కడప జిల్లాలో "అధికార పార్టీ నాయకులు" కుమ్మక్కై. 496 మంది రైల్వే ఉద్యోగస్తుల..! ఇంటి స్థలాలు కబ్జా

### రైల్వే ఆస్తులు జోలికి వెళ్తే బెయిల్ కూడా పుట్టదని భయపడతారు'


### కడప జిల్లా మామిళ్ళపల్లి గ్రామం "సర్వేనెంబర్40,41,42లో" రైల్వే డిపార్ట్మెంట్ కు సంబంధం లేని వ్యక్తులకు అధికార పార్టీ నాయకులు రిజిస్ట్రేషన్ చేయుంచడం

### కడప జిల్లాలో రిజిస్ట్రేషన్ మాఫియాకు.. వ్యతిరేకంగా ఏప్రిల్ 3న నిరసన






అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్:- మార్చ్ 30 జనసముద్రం న్యూస్భూమాఫియా కేరాఫ్ అడ్రస్ గా మారిన గత కడప తహసిల్దార్ "శివరామిరెడ్డి "చింతకొమ్మదిన్నె తహసిల్దార్ "మహేశ్వర్ రెడ్డి" లకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం... గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి వేదిక రాష్ట్ర కన్వీనర్ "కారు ఆంజనేయులు"... అధికార పార్టీ ముసుగులో జిల్లాలో రైల్వే భూములో రెవెన్యూ భూములు వంకలు వాగుల భూములను భూ మాఫియా తో రిజిస్ట్రేషన్ మాఫియా రెవెన్యూ మాఫియా కలిసి భూ దోపిడీకి పాల్పడుతున్నారని జిల్లాలో అన్యాక్రాంతాన్ని గురవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి వేదిక రాష్ట్ర కన్వీనర్ "కారు ఆంజనేయులు" డిమాండ్ చేశారు... జిల్లాలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల నేతలను ప్రజా సంఘాల నేతలను కలిసి భూ మాఫియా కి వ్యతిరేకంగా అందరం కలిసి పోరాడుదామని నేతలకు వివరిస్తున్న గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి వేదిక నేతలు కారు ఆంజనేయులు, బందెల ఓబయ్య, షాజహాన్ తదితర నేతలు ఏప్రిల్ 3 తేదీన కో-ఆపరేటివ్ కాలనీలోని ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ మరియు సూపర్డెంట్ ఆఫ్ స్టాంపుల కార్యాలయం ఎదుట అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టామని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలిపారు ఈ సందర్భంగా కారు ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వానికి సంబందించిన రైల్వే ఆస్తులను దొంగతనం చేయాలంటే అంత సులభంగా బెయిలు కూడా పుట్టదని భయపడతారు. కానీ కడపలో భూ మాఫియా, రిజిస్ట్రేషన్ మాఫియా ఇద్దరు ఒకటై రైల్వే ఆస్తులను కొల్లగొట్టారు. 1982వ సం?లో రైల్వే కో



ఆపరేటీవ్ సొసైటీ ద్వారా 496 మందికి రైల్వే ఉద్యోగస్తులకు కడప జిల్లా, కడప సిటీ, మామిళ్ళపల్లె గ్రామ పొలములోని సర్వే నెంబరు 40, 41, 42లో ఇంటి స్థలాలు ఇవ్వడం జరిగింది. ఈ స్థలాలను భూ మాఫియా, రిజిస్ట్రేషన్ మాఫియా ఇద్దరు కుమ్మక్కై 200 ప్లాట్లకు పైబడి ప్లాట్ల యజమానులకు గానీ, రైల్వే డిపార్టుమెంటుకు సంబందం లేనటువంటి వారికి రిజిస్ట్రేషన్ చేశారు. ఈ వెంచర్లో ప్లాట్లకు 2006వ సం॥ నుండి ఇప్పటి వరకు కార్పొరేషన్ అధికారులు ఈ వెంచరులో ఉన్న ప్లాట్లకు పన్ను వేయ్యలేదు. క్రొత్తగా వచ్చినటువంటి ఐ.ఎ.యస్. కమీషనర్ జోక్యం చేసుకొని పన్ను వేస్తారు అని అనుకుంటే సార్ కూడా వేయ్యలేకపోయారు. అంటే అధికార పార్టీ కబ్జా దారులకు ఎంత అండదండలు వున్నవో అర్ధమౌతుంది.ఈ భూమి దాదాపుగా 20 కోట్ల రూపాయల ఈ ఇరువురికి చెందినదని అర్థమౌతుంది. అలాగే రైల్వే భూములు కడప నగరములో కానీ మామిళ్ళపల్లె, క్రిష్ణాపురం రెవిన్యూ గ్రామాలల్లో దాదాపు 500 యకరముల దాక రైల్వే భూములు ఉన్నవి. ఈ భూములను రిజిస్ట్రేషన్ మాఫియా సహాకారముతో అధికార పార్టీ అండదండలతో కబ్జా చేయడం జరిగింది. ఈ కబ్జా చేసిన భూములలో వెంచర్లు వేసి ప్లాట్లను అమ్ముతున్నారు. రైల్వే అధికారులు ఏమి పట్టనట్లుగా ఉంటున్నారు. సర్వే నెంబరు 39లో య. 13.72 సెంట్లు, సర్వే నెంబరు 60లో య. 4.19 సెంట్లు. సర్వే నెంబరు 61లో య. 2.17 సెంట్లు, సర్వే నెంబరు 62లో య. 6.10 సెంట్లు, సర్వే నెంబరు 63లో య. 0.40 సెంట్లు సర్వే నెంబర్లు 61/1, 64/2, 64/3, 64/5, 60/1, 60/2, 60/3, 60/4, 60/5, 39/1, 39/2, 39/3, 39/4, కృష్ణాపురం రెవిన్యూ గ్రామంలో సర్వేర్ నెంబర్లు 9/5, 18, 19, 20, 21, 22/2లలో య. 11.70 సెంట్లు యకరాలను కబ్జా చేశారు. ఈ భూములు నిశేధిత రైల్వే భూములు. వీటిని రిజిష్టరు చేయడానికి రిజిస్ట్రేషన్ అధికారులకు హక్కు లేదు. కానీ ఈ భూములలో అమ్మితే వచ్చిన లాభములో వాటాలు రిజిష్ట్రరు అధికారులకు, భూ మాఫియాకు ఉ న్నటుగా చర్చ జరుగుతున్నది. రైల్వే భూములు అన్నింటిని సర్వే నిర్వహించి భవిష్యత్తు అవసరాల కోసం భూముల చుట్టూరు పెన్సింగ్ వేసి భూములను రక్షించాలని గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి వేధిక విజ్ఞప్తి చేస్తున్నది. ఈ భూములు కబ్జా చేసినటువంటి వారి పైన సహాకరించిన అధికారుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. రిజిస్ట్రేషన్ అధికారులు అయిన శ్రీ రామకృష్ణ డి.ఐ.జి., విజయవాడ, శ్రీ పి.వి.యన్. బాబు కడప రిజిష్టరు. శ్రీ బి. శివరామ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ జనరల్, శ్రీ సుందరేషన్ కడప రూరల్, డిప్యూటేషన్ సబ్ రిజిస్ట్రారు, శ్రీమతి శ్యామలా దేవి (సస్పెండెండ్) కడప రూరల్ సబ్ రిజిస్ట్రారు వీరు, భూ మాఫియాకు సహాకరించారు ప్రభుత్వ భూముల పరిరక్షణకై ఏప్రిల్ 3 తేదీన ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ మరియు సూపర్డెంట్ ఆఫ్ స్టాంపుల కార్యాలయం ఎదుట అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టామని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలిపారు